
# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
10-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 50

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# అభివృద్ధి తెలంగాణ!

- నేడు రాష్ట్రానికి ప్రధాని నరేంద్ర మోడీ
- రూ. 9400 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం
- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో భారీ బహిరంగ సభ
- రెండు లక్షల మంది జన సమీకరణ

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్:** ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ హవా నడుస్తోంది. ఆయన నేతృత్వంలో బిజెపి ఒక్కో రాష్ట్రాన్ని స్వాధీనం

- మిగతా 2,3వ పేజీలో

**ప్రధాని టూర్ షెడ్యూల్ ఇదే!**



# తమిళనాడులో స్టాలిన్ రాజకీయ చదరంగం

**కాంగ్రెస్ పార్టీని వదిలించుకొని బిజెపి టార్గెట్ లేకుండా చేసుకుని..**

**బలమైన మిత్రపక్షాలను విజయ వైపు పంపి.. అధికార పీఠంపై పట్టు**

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** తమిళనాడులో ఎట్టకేలకు విజయ్ కు లైన్ క్లియర్ అయింది. అధికారం చేపట్టేందుకు అవసరం అయినా 118 మ్యాజిక్ ఫిగర్ కు ఆయన చేరువయ్యారు. నాటకీయ పరిణామాల

- మిగతా 2వ పేజీలో





## ప్రశాంత్ కిషోర్ కోసం ఆరాటం!

**భారీగా ఆఫర్ చేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ**

**తిరస్కరిస్తున్న ఒక్కప్పటి వ్యూహకర్త**

మిగతా 2,3లో



## రైతులంటే పట్టింపులేని సిఎం రేవంత్

**అకాల వర్షాలతో నష్టపోయినా చర్యలు లేవు**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

# ఎట్టకేలకు తమిళనాడు ఉత్కంఠకు తెర

**తమిళనాడు కొత్త సిఎంగా విజయ్..విజయ్‌ను నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు**

- నేడు పది గంటలకు సిఎంగా విజయ్ ప్రమాణం
- మద్దతు లేఖలు సమర్పణ..గంటన్నరకు పైగా చర్చలు
- గవరనర్ లేఖతో బయటకు వచ్చిన టివికె అధినేత
- 13లోగా మెజార్టీ నిరూపించుకోవాలని గవర్నర్ సూచన
- ప్రభుత్వానికి బయటనుంచి మద్దతుకు చిన్న పార్టీల నిర్ణయం

**చెన్నై,(క్రైమ్ మిర్రర్):** తమిళనాడు రాజకీయాల్లో అనిశ్చితి వీడింది. సిఎంగా జోసెఫ్ విజయ్ నియమితులయ్యారు. దీంతో ఆయన నేడు ఉదయం పదిగంటలకు తమిళనాడు సిఎంగా ప్రమాణం చేయనున్నారు. నెహ్రూ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. గత నాలుగు రోజుల ఉత్కంఠకు తెరదించుతూ శనివారం గవర్నర్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ప్రకటన చేశారు. అంతకుముందు విజయ్ తన అనుచరులతో కసలి గవర్నర్ను కలిసి చర్చించారు. తనకు మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలను అందించారు. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ జోసెఫ్ విజయ్‌ను సిఎంగా నియమిస్తూ లేఖలను అందించారు.

- మిగతా 3వ పేజీలో






## బెంగాల్లో కొలువుదీరిన బిజెపి సర్కార్!

- ముఖ్యమంత్రిగా సువేందూ అధికారి ప్రమాణ స్వీకారం
- క్యాబినెట్లో కీలక నేతలకు చోటు
- ప్రధాని నరేంద్ర మోడీతో పాటు కేంద్ర మంత్రుల హాజరు
- ఎన్డీఏ పాలిత ముఖ్యమంత్రుల రాక
- అట్టహాసంగా ప్రమాణ స్వీకార వేడుకలు

2లో

## దటీజ్ మోడీ!

**ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత..**
**కొత్తగా తొమ్మిది రాష్ట్రాల్లో అధికారం**

**హర్యానాతో మొదలై.. నేడు బెంగాల్ హస్తగతం**



# ప్రమాదంలో భాగ్యనగరం!

- హైదరాబాద్ కు తప్పని నీటి గండం
- వేగంగా అడుగంటి పోతున్న భూగర్భ జలాలు
- ఆందోళనలో ప్రజలు

తెలుగు రాష్ట్రాల్లో వేసవి తీవ్ర రూపం దాల్చుతోంది. ఎండలు దంచి కొడుతున్నాయి. ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. 45 డిగ్రీల ఉష్ణోగ్రత సర్వసాధారణం అయింది. ఇక భాగ్యనగరం హైదరాబాదులో పరిస్థితి చెప్పనవసరం లేదు. ఎండలు తీవ్రమవుతుండడంతో నగరంలో భూగర్భ జలాలు మరింత అడుగంటుతున్నాయి.

2లో

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్**

నీటి ఎద్దడి పెరిగే అవకాశం ఉన్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. ప్రమాదకర స్థాయికి భూగర్భ జలాలు పడిపోతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. కేవలం ఒక్క నెలలోనే నీటిమట్టం తగ్గడం గ్రేటర్ ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. వేసవి ప్రమాద తీవ్రత తప్పదని భాగ్యనగరం ప్రజలు ఆందోళనతో ఉన్నారు.

# బండికి సన్ స్ట్రోక్

3లో

- పోక్సో కేసులో ఇరుక్కున్న సంజయ్ కొడుకు
- మైనర్ బాలికను వేధించాడన్న ఆరోపణలపై కేసు
- అమ్మాయే తనను బ్లాక్ మెయిల్ చేసిందంటూ
- తొలుత కరీంనగర్ లో కేంద్ర మంత్రి కొడుకు ఫిర్యాదు
- బాలికపై, ఆమె తల్లిపై హనీట్రాప్ కేసు నమోదు
- బండి సాయి భగీరథ్ పై గతంలో కాలేజీ గొడవ కేసు
- తమపై కుట్ర జరుగుతోందన్న బండి సంజయ్

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్**

తెలంగాణ బీజేపీ నేతల్లో అత్యంత దూకుడుగా వ్యవహరించే వ్యక్తిగా పేరున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ వేగానికి కుమారుడి రూపంలో



# కేరళంపై కాంగ్రెస్ మల్లగుల్లాలు

**సిఎం ఎవరనేదానిపై తేల్చుకోలేని పార్టీ**

**నేడు స్పష్టత వచ్చే అవకాశం ఉందన్న పార్టీ నేతలు**

**న్యూఢిల్లీ/ తిరువనంతపురం,(క్రైమ్ మిర్రర్):** తమిళనాట ముఖ్యమంత్రి పదవిపై ఏర్పడిన సందిగ్ధత వీడడంతో ఇప్పుడు అందరి దృష్టి పొరుగు రాష్ట్రం కేరళపై పడింది. ఫలితాలు వెలువడి ఐదు రోజులు గడుస్తున్నా.. సీఎం ఎవరనే దానిపై ఇంకా స్పష్టతరాలేదు. సీఎం ఎంపికపై దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన సమావేశం జరిగినప్పటికీ.. సీఎం పేరును మాత్రం వెల్లడించలేదు. దీంతో ఆదివారం దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



# బెంగాల్లో కొలువుదీరిన బిజెపి సర్కార్!

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** పశ్చిమ బెంగాల్లో బిజెపి ప్రభుత్వం కొలువుదీరింది. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ 15 ఏళ్ల పాలనకు చెక్ పెట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా సువెందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. కోల్కత్తాలోని బి గ్రేడ్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమం. ముఖ్యఅతిథిగా ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్ నాథ్ సింగ్, కింజరాపు రామ్మోహన్ నాయుడు, ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, యోగి ఆదిత్యనాథ్, రేఖ గుప్తా, బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ హాజరయ్యారు. అతిరథ మహారధుల మధ్య పశ్చిమ బెంగాల్ సీఎంగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు.


### సీనియర్ నేత కాళ్లు మొక్కిన మోది

రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ నివాళులు అర్పించారు. అలాగే పశ్చిమ బెంగాల్లో బిజెపిలో అత్యంత సీనియర్ నేతల్లో ఒకరైన మఖన్ లాల్ కాలికి ముక్కలు ప్రధాని నరేంద్ర మోడీ. ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. 1952లో కాశ్మీర్లో శ్యాంప్రసాద్ ముఖర్జీ తోపాటు ఉద్యమంలో పాల్గొన్నారు. 1980లో బిజెపి ఏర్పాటు అయిన తర్వాత బెంగాల్లో క్రియాశీలకంగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన వయసు 98 సంవత్సరాలు. తొలిసారిగా బెంగాల్లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుండడంతో మఖన్ లాల్ కు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వేదికపై ప్రధాని నరేంద్ర మోడీ ఆయనకు సాలువ కప్పి సత్కరించారు. ఆయన పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. అంతేకాదు బిజెపిని గెలిపించిన బెంగాల్ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ మోకాళ్ళపై ఒంగి కృతజ్ఞతలు తెలిపారు.

**సరికొత్త శకం..:** బెంగాల్లో సరికొత్త రాజకీయ శకం ప్రారంభం అయింది. రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా భారతీయ జనతా పార్టీ అధికార పీఠాన్ని కైవసం చేసుకుంది. కొత్త సీఎంగా బిజెపి ఫైర్ బ్రాండ్ నాయకుడు సువేందూ అధికారి అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ రవి ఆయనతో పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. బిజెపి ముఖ్యమంత్రులతో పాటు ఎన్డీఏ పాలిత సీఎంలు ఈ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి రోజే ఈ కార్యక్రమం జరగడం బెంగాల్ ప్రజల్లో మరింత ఉత్సాహాన్ని నేర్పింది. సువేందూ అధికారితో పాటు పలువురు కీలక బిజెపి నేతలు మంత్రులుగా ప్రమాణం చేశారు. పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన దిలీప్ ఘోష్, మహిళా నేత అగ్ని మిత్ర పాల్, అశోక్ కీర్తనియా, క్షుదిరం టుడు, నితీష్ ప్రామాణిక్ తదితరులకు క్యాబినెట్లో చోటు దక్కింది. సామాజిక సమీకరణలకు పెద్దపీట వేస్తూ చాలామందికి మంత్రి పదవులు దక్కాయి.

**55 ఏళ్ల వయసులో సీఎం..:** సువేందూ అధికారి మున్సిపల్ కౌన్సిలర్గా తన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించి.. ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారు. ఆయన వయస్సు 55 సంవత్సరాలు. 1970లో తూర్పు మేదినీపూర్ లో జన్మించారు. రాజకీయాలంటే విపరీతమైన ఆసక్తి. అలా అంచలంచలుగా ఎదుగుతూ వచ్చారు. మమతా బెనర్జీకి దగ్గరయ్యారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఎదిగారు. అయితే మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ పెత్తనాన్ని సహించలేక 2020లో పార్టీకి గుడ్ బై చెప్పారు. అప్పటినుంచి బిజెపి బలోపేతానికి కృషి చేస్తూ వచ్చారు. రెండుసార్లు మమతా బెనర్జీ ని అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించారు. తాజా ఎన్నికల్లో భవానీపూర్ నుంచి మమతా బెనర్జీ పై గెలిచారు. అందుకే బిజెపి హై కమాండ్ ఆయన సేవలను గుర్తించింది. బెంగాల్ కొత్త ముఖ్యమంత్రిగా ఎంపిక చేసింది.

# దటీజ్ మోడీ!



**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** ప్రధాని నరేంద్ర మోడీ హవా జాతీయస్థాయిలో మరింత పెరుగుతోంది. ఆయన ప్రభావం దేశవ్యాప్తంగా కనిపిస్తోంది. పశ్చిమ బెంగాల్ లో బిజెపి విజయంతో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంపై ప్రజామోదం పెరిగినట్లు స్పష్టమవుతోంది. ప్రధానిగా ఆయన బాధ్యతలు చేపట్టిన తర్వాత కొత్తగా తొమ్మిది రాష్ట్రాల్లో బిజెపి అధికారంలోకి వచ్చింది. అలా హర్యానాలో ప్రారంభమైన విజయ పరంపర.. తాజాగా పశ్చిమ బెంగాల్ వరకు చేరింది. 2014లో హర్యానాలో తొలిసారిగా అధికారంలోకి వచ్చింది భారతీయ జనతా పార్టీ. తరువాత మహారాష్ట్రలో సత్తా చాటింది. అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, త్రిపుర, ఒడిస్సా, బీహార్, పశ్చిమ బెంగాల్ లో సరి కొత్తగా అధికారంలోకి రాగలిగింది భారతీయ జనతా పార్టీ.

**వీరోచిత పోరాటంతో కమలం..:** హర్యానాలో ఎలాగైనా సత్తా చాటాలని దశాబ్దాలుగా పోరాటం చేస్తూ వచ్చింది భారతీయ జనతా పార్టీ. కానీ ఆ ప్రయత్నాలు ఏవి వర్కౌట్ కాలేదు. 2014లో ప్రధాని మోదీ నేతృత్వంలోని బిజెపి హర్యానాలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది. మనోహర్ లాల్ ఖట్టర్ హర్యానా తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. మహారాష్ట్రలో 2016 అసెంబ్లీ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా అవతరించింది. మహాకూటమితో మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ రాష్ట్రానికి తొలి బిజెపి ముఖ్యమంత్రిగా దేవేంద్ర పడనవిస్ పదవి బాధ్యతలు చేపట్టారు. అస్సాంలో 2016లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించింది బిజెపి. అప్పటినుంచి అస్సాం పై పూర్తి పట్టు సాధించింది. సర్బానంద సోనో వాల్ బిజెపి తొలి ముఖ్యమంత్రి అయ్యారు. అక్కడినుంచి వరుస 3 విజయాలతో అస్సాంలో తిరుగులేని ఆధిపత్యం కనబరుస్తోంది బిజెపి. ఈశాన్య ప్రాంతాల్లో సైతం సత్తా చాటుతూ వస్తుంది. 2016లో అరుణాచల్ ప్రదేశ్ లో జరిగిన ఎన్నికల్లో నాటకీయ పరిణామాల మధ్య బిజెపి తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. వాస్తవానికి కాంగ్రెస్ అధికారంలోకి రాగా పెమా ఖండూ సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. కానీ కొద్ది రోజులకే తన 33 మంది ఎమ్మెల్యేలతో కలిసి బిజెపి మిత్రపక్షమైన పీపుల్స్ పార్టీ ఆఫ్ అరుణాచల్ లో చేరారు. దీంతో అక్కడ బిజెపి ప్రభుత్వం ఏర్పాటయింది. 2017లో తొలిసారి మణిపూర్ లో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. తొలి బిజెపి ముఖ్యమంత్రిగా బీరెన్ సింగ్ పదవీ బాధ్యతలు చేపట్టారు. 2018 ఎన్నికల్లో త్రిపురలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది. బిప్లబ్ కుమార్ దేబ్ తొలి బీజేపీ ముఖ్యమంత్రి అయ్యారు. 2024లో సుదీర్ఘ స్నేహ బంధాన్ని వదులుకొని.. ఒడిస్సా లో బిజెడి పై పోరాడి గెలిచింది బిజెపి. మోహన్ చరణ్ తొలి ముఖ్యమంత్రి అయ్యారు. 2025లో బీహార్ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా అవతరించింది భారతీయ జనతా పార్టీ. అయినా సరే జెడియు నేత

# ప్రమాదంలో భాగ్యనగరం!

(మొదటి పేజీ తరువాయి)

**80 శాతం ప్రాంతాల్లో లోటు..**

హైదరాబాద్లోని సుమారు 80% ప్రాంతాలలో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. పది మీటర్ల కంటే తక్కువ లోతుకు పడిపోయాయి అని గణాంకాలు చెబుతున్నాయి. దీనివల్ల సాధారణ బోర్ల నుంచి నీరు రావడం కష్టతరంగా మారుతుంది. ప్రధానంగా కుత్బుల్లాపూర్ వంటి ప్రాంతాల్లో 35 మీటర్ల లోతుకు భూగర్భ జలాలు పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఆ ప్రాంతంలో ఇప్పటికే నీటి ఎద్దడి ప్రారంభం అయింది. భూగర్భ జలాలు తగ్గిపోవడంతో.. భూగర్భంలో నీటి ఒత్తిడి పెరిగి.. ఉన్న వనరులు కూడా త్వరగా హరించుకుపోతున్నాయి. దీంతో టాంకర్ల ద్వారా నీటి సరఫరా పై భాగ్యనగరం ప్రజలు ఆధార పడాల్సి వస్తోంది.

**నీటి లభ్యత లేదు**

నగరంలో పెరుగుతున్న ప్రజల అవసరాలకు తగ్గట్టు నీటిలభ్యత లేదు. విచ్చలవిడి నీటి వినియోగంతో భూగర్భ జలాల్లో నీరు అడుగంటి పోతోంది. కానీ ప్రభుత్వం మాత్రం సీరియస్ గా తీసుకోకపోవడం పై విమర్శలు పెరుగుతున్నాయి. ఒకేసారి నీటిమట్టం ఇంత వేగంగా పడిపోవడానికి కారణం ఏంటనేది తెలియడం లేదు. అయితే నగరంలో పెరుగుతున్న విచ్చలవిడి గృహ నిర్మాణం, అపార్ట్మెంట్ల నిర్మాణం, నిబంధనలకు విరుద్ధంగా వేలాది బోర్లు వేయడం వంటి కారణాలతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. భారీ వర్షాలు కురిసే సమయంలో నీటిని భూమిలోకి ఇంకించే రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ గుంతలు చాలా చోట్ల పనిచేయడం లేదు. నీటిని నిల్వ చేసే చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురయ్యాయి. తద్వారా భూగర్భ జలాల పునరుద్ధరణకు అవకాశం లేకుండా పోతోంది. ప్రస్తుత హైదరాబాదులో పరిస్థితి చూస్తుంటే మున్ముందు నీరు ఆవిరి అయిపోయే అవకాశం ఉంది. అదే జరిగితే భాగ్యనగరం ప్రజలు నీటి కోసం అల్లాడడం ఖాయం. ఈ విషయంలో మాత్రం ప్రభుత్వం సీరియస్ గా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

# గంజాయి బ్యాచ్ పట్టివేత

### భారీగా గంజాయి ప్యాకెట్లు స్వాధీనం
### ఇద్దరు అంతరాష్ట్ర ముఠా సభ్యుల అరెస్ట్
### వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ

నల్లగొండ,మే9:గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్టు చేసి వారి నుండి 104.5 కేజీల గంజాయి, ఒక లారీ, రెండు సెల్ ఫోన్లను నల్లగొండ పోలీసులు స్వాధీనం చేసుకుని రిమాండ్కు తరలించారు. మరో ముగ్గురు ప్రధాన నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు కొనసాగిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. శనివారం ఉదయం విజయవాడ నుండి హైదరాబాద్కు భారీ మొత్తంలో గంజాయి తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం రావడంతో కేతేపల్లి ఎస్ఐ సతీష్ పోలీసు సిబ్బంది, క్లూస్ టీమ్తో కలిసి కొర్లపహాడ్ టోల్ ప్లాజా సమీపంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో గ్రీన్ కలర్ అశోక్ లేలాండ్ లారీని ఆపి తనిఖీ చేయబోతుండగా లారీలో ఉన్న ఇద్దరు వ్యక్తులు వాహనం దిగి పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని సోదాలు జరుపగా గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయన్నారు. నిందితులను జమ్ముకాశ్మీర్కు చెందిన పరంవిర్ సింగ్ అలంబుగా, మహారాష్ట్రకు చెందిన షా ఆలం పర్వేష్ ఆలం అన్సారిగా గుర్తించినట్లు తెలిపారు. అంతర్ రాష్ట్ర మాదకద్రవ్యాల నెట్వర్క్పై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి, నకిరేకల్ సీఐ హరిబాబు, కేతేపల్లి ఎస్ఐ సతీష్, పోలీస్ సిబ్బంది బి.వెంకటేశ్వర్లు, బి.వెంకట కృష్ణ, స్వామి, వెంకన్న, బాసిత్లను ఎస్పీ అభినందించారు. ఇదిలావుంటే నల్లగొండ జిల్లా కేంద్రంలో గంజాయి అమ్మకాలు చేస్తున్న ముఠాను అరెస్టు చేసి వారి నుండి 300 గ్రాముల గంజాయి, రెండు బైక్లు, రెండు సెల్ఫోన్లు స్వాదీనం చేసుకున్నారు. వారిని రిమాండ్కు తరలించినట్లు నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శనివారం ఉదయం హైదరాబాద్ రోడ్లోని హౌజింగ్ బోర్డు కాలనీ వద్ద గంజాయి అమ్మకాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం వచ్చినట్లు తెలిపారు. టూటౌన్ ఎస్ఐ యద్రా సైదులు తన సిబ్బంది బాలకోటి, షకీల్తో కలిసి పర్యటిస్తున్న క్రమంలో నలుగురు వ్యక్తులు రెండు బైకులపై అక్కడ అనుమానాస్పదంగా నిలబడి ఉండడంతో వారిని విచారించేందుకు ప్రయత్నించగా పారిపోవడానికి యత్నించారన్నారు.

# ప్రశాంత్ కిషోర్ కోసం ఆరాటం!

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ప్రశాంత్ కిషోర్ కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రయత్నిస్తోందా? మరోసారి ఆయనను రాజకీయ వ్యూహకర్తగా నియమించుకోవాలని చూస్తోందా? ఇందుకు భారీగా ఆఫర్ చేస్తోందా? పొలిటికల్ వర్గాల్లో దీనిపైనే చర్చ నడుస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో వైసీపీతోపాటు జగన్మోహన్ రెడ్డికి పనిచేయని ప్రశాంత్ కిషోర్ చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఇప్పుడు తాజాగా ఈ వార్త హల్చల్ చేస్తోంది. దేశంలోని దిగ్గజ పార్టీలకు, దిగ్గజనేతలకు తన రాజకీయ వ్యూహాలను అందించారు ప్రశాంత్ కిషోర్. 2014లో నరేంద్ర మోడీకి రాజకీయ వ్యూహ కర్తగా సక్సెస్ కావడంతో ప్రశాంత్ కిషోర్ పేరు మార్మోగిపోయింది.. అటు తర్వాత మమతా బెనర్జీ, నితీష్ కుమార్, అరవింద్ కేజ్రీవాల్, జగన్మోహన్ రెడ్డి లాంటి వారికి రాజకీయ వ్యూహకర్తగా వ్యవహరించారు ప్రశాంత్ కిషోర్. అయితే వ్యూహకర్తగా ఆయన ఖాతాలో సక్సెస్ లతో పాటు ఫెయిల్యూర్స్ ఉన్నాయి. తాజాగా తమిళనాడు ఎన్నికల్లో విజయ్ కు రాజకీయ సలహాలు అందించి ఆయన గెలుపులో భాగం పంచుకున్నారు ప్రశాంత్ కిషోర్. దీంతో మరోసారి ప్రశాంత్ కిషోర్ విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పునరాలోచనలో పడినట్లు ప్రచారం నడుస్తోంది.

**వ్యూహకర్తగా విజయం :** 2014 నుంచి 2019 మధ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విపక్షపాత్ర పోషించింది. ఆ ఎన్నికల్లో టిడిపి విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఎన్డీఏలో అప్పట్లో కీలక భాగస్వామి కూడా. ఆ సమయంలో అధికార పక్షాన్ని ఢీ కొట్టాలి అంటే కచ్చితంగా రాజకీయ వ్యూహాలు ఉండాలని భావించారు జగన్మోహన్ రెడ్డి. అప్పటికే మంచి సక్సెస్ ల మీద ఉన్న ప్రశాంత్ కిషోర్ ను ఆశ్రయించారు. అలా 2017లో వైసీపీకి వ్యూహకర్తగా నియమితులయ్యారు ప్రశాంత్ కిషోర్. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేశారు. ప్రశాంత్ కిషోర్ తన ఐ ప్యాక్ తో రంగంలోకి దిగారు. 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అద్భుత విజయం అందించారు. కానీ తరువాత జరిగిన పరిణామాలతో జగన్మోహన్ రెడ్డికి దూరమయ్యారు ప్రశాంత్ కిషోర్. ఎందుకో కానీ జగన్మోహన్ రెడ్డి విషయంలో అసహనం వ్యక్తం చేసిన ఆయన 2024 ఎన్నికల ముంగిట కీలక ప్రకటనలు చేశారు. జగన్మోహన్ రెడ్డి దారుణ పరాజయం చవిచూస్తారని తేల్చి చెప్పారు. నేరుగా అమరావతికి వచ్చి చంద్రబాబును కలిసి కూటమికి సానుకూలంగా వ్యాఖ్యలు చేశారు. ఆయన చెప్పిన మాదిరిగానే జగన్మోహన్ రెడ్డికి దారుణ ఓటమి ఎదురైంది. కూటమి అధికారంలోకి రాగలిగింది.

**పీకే వైపు మొగ్గు :** ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపడాలి అంటే బలమైన వ్యూహకర్త అవసరం. అందుకే తనకు పూర్వాశ్రమంలో సేవలు అందించిన ప్రశాంత్ కిషోర్ వైపు జగన్మోహన్ రెడ్డి మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. అయితే ఎట్టి పరిస్థితుల్లో మరోసారి జగన్మోహన్ రెడ్డికి సేవలు అందించేది లేదని ప్రశాంత్ కిషోర్ తేల్చి చెబుతున్నారు. అయితే ప్రశాంత్ కిషోర్ తన సొంత రాష్ట్రంలో జన్ సూరజ్ పార్టీని ఏర్పాటు చేశారు. బీహార్ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చవి చూశారు. కానీ పార్టీని అలానే కొనసాగిస్తానని.. అవసరం అనుకుంటే సొంత ఆస్తులు అమ్ముకొని పార్టీని నడుపుతానని సవాల్ చేశారు.

# అభివృద్ధి తెలంగాణ!

(మొదటి పేజీ తరువాయి)

చేసుకుంటూ ముందుకు వస్తోంది. ఇక తదుపరి టార్గెట్ తెలంగాణ అని స్వయంగా ప్రకటించింది భారతీయ జనతా పార్టీ. అయితే తెలంగాణలో అభివృద్ధి అనే మంత్రాన్ని జపించి అధికారంలోకి రావాలనుకుంటోంది భారతీయ జనతా పార్టీ. అందులో భాగంగా ఈరోజు ప్రధాని నరేంద్ర మోడీ గ్రేటర్ హైదరాబాద్ లో పర్యటించనున్నారు. ఆయన పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తొలిసారిగా తెలంగాణకు విచ్చేస్తుండడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది బిజెపి. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనతో తెలంగాణలో బిజెపి విస్తరించాలని చూస్తోంది. ముఖ్యంగా అభివృద్ధితోనే తెలంగాణలో అధికారంలోకి రావచ్చు అనే అంచనాలు వేస్తోంది.

**కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపన..**

ప్రధాని నరేంద్ర మోడీ ఈరోజు గ్రేటర్ హైదరాబాద్లో కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. రూ. 9400 కోట్ల రూపాయలతో చేపట్టనున్న ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. రూ.2360 కోట్లతో జహీరాబాద్ ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి శంకుస్థాపన చేయడంతో పాటు..రూ.3180 కోట్లతో 167 వ నెంబర్ జాతీయ రహదారిని నాలుగు లైన్ల గా విస్తరించే పనులకు శ్రీకారం చుట్టనున్నారు. అలాగే రైల్వే రంగంలో 1250 కోట్లతో నిర్మించిన కాజీపేట, విజయవాడ మూడో రైల్వే లైన్ సెక్షన్ ను జాతికి అంకితం చేయనున్నారు. మరో 300 కోట్ల రూపాయలతో నిర్మించిన కాజీపేట రైల్ అండర్ రైల్ బైపాస్ ను ప్రారంభించనున్నారు. టెక్స్టైల్ రంగం అభివృద్ధి కోసం 1700 కోట్లతో పీఎం మిత్ర పార్క్, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పనులకు పచ్చ జెండా ఊపునున్నారు. 610 కోట్లతో మల్కాపూర్ లో ఐఓసీఎల్ టెర్మినల్ అందుబాటులోకి తీసుకురానున్నారు.

**ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు..**

ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా తెలంగాణకు విచ్చేస్తుండడంతో.. ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తోంది భారతీయ జనతా పార్టీ. భారీ బహిరంగ సభ కు లక్షలాదిమంది జనాలను సమీకరిస్తోంది. సాయంత్రం 6:30 నుంచి 7:30 గంటల వరకు ప్రధాని పరేడ్ గ్రౌండ్లో ప్రసంగించనున్నారు. కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్రావు తో పాటు కీలక నేతలు సభను విజయవంతం చేసేందుకు శ్రమిస్తున్నారు.

# తమిళనాడులో స్టాలిన్ రాజకీయ చదరంగం

(మొదటి పేజీ తరువాయి)

నడుమ వి సి కె మద్దతు తెలిపింది. తమ డిమాండ్లకు విజయ్ అంగీకరించడంతో మద్దతు దొరికింది. అయితే ప్రస్తుతం పరిణామాలు చూస్తుంటే మాత్రం.. మాజీ సీఎం స్టాలిన్ ఒక మాస్టర్ పొలిటికల్ గేమ్ ఆడినట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీని వదిలించుకోవడం ద్వారా.. జాతీయస్థాయిలో తటస్థ వైఖరి అనుసరించనున్నారు స్టాలిన్. తద్వారా బిజెపి టార్గెట్ తనపై పడకుండా జాగ్రత్త పడ్డారు. కాంగ్రెస్ పార్టీని వెన్నుపోటుగా చూపి ఆ పార్టీతో సంబంధాలు తెంచుకున్నారు. ఇక దేశంలో ఇండియా కూటమి లేనేలేదని తేల్చారు. తద్వారా బిజెపికి సానుకూలంగా మారిపోయారు స్టాలిన్. రెండు జాతీయ పార్టీలకు సమదూరం పాటిస్తూ తన రాజకీయ వ్యూహాన్ని అమలు చేయగలిగారు.



**ఇండియా కూటమితో కటీఫ్..**

ఇండియా కూటమికి సారథ్యం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ డిఎంకె నుంచి బయటకు వెళ్లి పోయింది. విజయ్ తో చేతులు కలిపింది. దీంతో డిఎంకె ఒక వ్యూహం ప్రకారం జాతీయ రాజకీయ చిక్కుల నుంచి తప్పించుకుంది. ఒకవేళ డీఎంకే నేరుగా కాంగ్రెస్తో కలిసి ఉంటే.. బిజెపి ప్రభుత్వం నుంచి తీవ్రమైన రాజకీయ ఒత్తిడి తప్పేది కాదు స్టాలిన్. కేంద్ర దర్యాప్తు సంస్థల ఇబ్బందులు తప్పేవి కావు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ స్వయంగా పొత్తు వద్దనుకోవడం స్టాలిన్ కు కలిసి వచ్చింది. తనపై ఎటువంటి మచ్చ పడకుండా జాగ్రత్తపడ్డారు. ఇప్పుడు పార్లమెంట్ లోను కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉంటామని లేక ఇవ్వడం ద్వారా బిజెపి ప్రమాదం నుంచి తప్పించుకున్నారు స్టాలిన్.

**వ్యక్తిగత వైరానికి దూరంగా..**

డీఎంకే సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీతో కొనసాగింది. కానీ బిజెపి పెద్దలతో ఎప్పుడు వ్యక్తిగత వైరం పెంచుకోలేదు స్టాలిన్. కేవలం రాజకీయంగా మాత్రమే విభేదించారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి దూరం కావడం ద్వారా బిజెపికి సరికొత్త సంకేతాలు పంపారు. అదే సమయంలో చాణుక్యత ప్రదర్శించారు. విజయ్ ప్రభుత్వం మనుగడ సాధించాలంటే డీఎంకేకు అత్యంత నమ్మకస్తులైన మిత్రపక్షాలుగా ఉన్న లెఫ్ట్, విసికెల మద్దతు తప్పనిసరి. అలా వారితో మద్దతు ఇప్పించడం ద్వారా అధికారం పై కూడా పట్టు కొనసాగించవచ్చు అన్న ఆలోచన చేశారు. ఈ పరిస్థితులన్నీ చూస్తుంటే తమిళనాడు రాజకీయ చదరంగంలో డీఎంకే ఓడిపోయి గెలిచినట్లు అయింది. ఒక విధంగా చెప్పాలంటే విజయ్ ను తన కను సన్నల్లో ఉంచుకుంటూనే.. కేంద్రం దృష్టిలో తటస్థ పాత్రను పోషించేలా స్టాలిన్ వ్యూహం పన్నినట్లు స్పష్టంగా అర్థం అవుతోంది.

# ప్రధాని టూర్ షెడ్యూల్ ఇదే!

## భాగ్యనగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

## మూడంచెల భద్రత

## పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు

క్రైమ్ మిర్రర్, హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోడీ ఈరోజు తెలంగాణలో పర్యటించనున్నారు. మూడోసారి ప్రధాని అయిన తర్వాత తొలిసారిగా తెలంగాణకు వస్తున్నారు. వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. పరేడ్ గ్రౌండ్స్ లో జరిగే భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. కాగా ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు సంబంధించి టూర్ షెడ్యూల్ విడుదలైంది. మధ్యాహ్నం 1:10 గంటలకు బెంగళూరు నుంచి ప్రత్యేక విమానంలో రానున్నారు. మధ్యాహ్నం 2:20 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. మూడు గంటల వరకు అక్కడే అధికారిక ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. మధ్యాహ్నం 3:15 గంటలకు



హెలికాప్టర్ లో హైటెక్ సిటీకి ప్రయాణించనున్నారు. మూడున్నర గంటల నుంచి నాలుగున్నర గంటల వరకు సింధు ఆసుపత్రి ప్రారంభోత్సవం, వైద్యులతో భేటీ కొనసాగనుంది. సాయంత్రం 4:40 గంటలకు తిరిగి బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. సాయంత్రం ఐదున్నర గంటల నుంచి 6:30 గంటల వరకు రోడ్డు మార్గంలో పరేడ్ గ్రౌండ్స్ కు చేరుకుంటారు. భారీ బహిరంగ సభలో ప్రసంగిస్తారు. రాత్రి 6:45 గంటలకు పర్యటన ముగించుకుని ప్రత్యేక విమానంలో గుజరాత్లోని జామ్ నగర్ వెళ్ళనున్నారు.

**ట్రాఫిక్ ఆంక్షలు..**

ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన నేపథ్యంలో పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో మూడంచెల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు. 200 మందికి పైగా పోలీసులతోపాటు ప్రత్యేక రక్షణ బృందాలు, నిఘా టీంలు రంగంలోకి దిగాయి. మరోవైపు ప్రధాని పర్యటన, భారీ బహిరంగ సభ కారణంగా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. ముఖ్యంగా బేగంపేట ఎయిర్పోర్ట్ నుంచి పరేడ్ గ్రౌండ్స్ వరకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటు సికింద్రాబాద్ పరిసరాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించనన్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

# ఎట్టకేలకు తమిళనాడు ఉత్కంఠకు తెర

దాదాపు గంటా నలభై నిముషాలు వీరి భేటీ జరిగింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కీలక మలుపులు తిరిగిన అత్యధిక స్థానాలు గెలిచిన విజయ్ నేతృత్వంలోని టీవీకేకు కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతు తెలపడంతో ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ లైన్ క్లియర్ చేశారు. ఈ మేరకు తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్‌ను నియమిస్తూ లోక్‌భవన్ ఓ ప్రకటన విడుదల చేసింది. శనివారం గవర్నర్‌ను కలిసి తమకు మద్దతిచ్చిన పార్టీల లేఖలను అందజేసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ కోరారు. మెజార్టీ మార్క్ (118)కు చేరుకోవడంతో గవర్నర్ సమ్మతించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియం వేదికగా టీవీకే చీఫ్ విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మే 13వ తేదీలోగా బల నిరూపణ చేసుకోవాలని సూచించారు. దీంతో ఇక తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం ఈనెల 10న కొలువు తీరనుంది. గవర్నర్ అపాయిమెంట్ ఇవ్వడంతో శనివారం సాయంత్ర లోక్‌భవన్‌లో ఆయనను విజయ్ కలుసుకున్నారు. టీవీకేకు మద్దతిస్తున్న కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, వీసీకే, ఐయూఎంఎల్ నేతలు కూడా విజయ్ వెంట గవర్నర్‌ను కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖలను విజయ్ గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలని కోరారు. ఇందుకు గవర్నర్ సమ్మతించారు. చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. తదుపరి మంత్రి వర్గ విస్తరణలో భాగస్వామ్య పార్టీలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. ఈనెల 4న వెలువడిన ఫలితాల్లో విజయ్ టీవీకే 108 సీట్లతో ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం లేకపోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన గవర్నర్ మూడుసార్లు విజయ్‌కు అనుమతి నిరాకరించారు. ఈనెల 10వ తేదీతో గవర్నర్ ఇచ్చిన గడువు ముగియనుండటంతో ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. రెండు చోట్ల నెగ్గిన విజయ్ ఒకచోట వదులుకోవాల్సి ఉండటంతో టీవీకే బలం 107కు చేరింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు, వామపక్షాల నుంచి నలుగురు ఎమ్మెల్యేలు మద్దతు ఇవ్వడంతో అది 116కు చేరింది. అయితే మరో ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతుపై సస్పెన్స్ కొనసాగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఇద్దరు ఎమ్మెల్యేలున్న వీసీకే బేషరుతుగా టీవీకేకు మద్దతు తెలిపింది. దీంతో పూర్తి సంఖ్యాబలం చేకూరిన విజయ్ నాలుగోసారి గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరారు. అయితే అప్పుడు కూడా సస్పెన్స్ కొనసాగింది. కేరళ పర్యటన ఉండటంతో గవర్నర్ అందుబాటులో లేరని చెప్పిన లోక్‌భవన్ వర్గాలు ఆ తర్వాత కొద్దిసేపటికే గవర్నర్ పర్యటన రద్దయిందంటూ ఆపాయింట్‌మెంట్ ఖరారు చేసింది. దీంతో నాలుగోసారి గవర్నర్‌ను కలిసిన విజయ్ పూర్తి సంఖ్యాబలాన్ని గవర్నర్ ముందుంచారు. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది. ప్రభుత్వ ఏర్పాటులో టీవీకేకు మద్దతు ఇస్తున్న వీసీకే.. క్యాబినెట్ బెర్తులు మాత్రం వద్దని చెప్పింది. 'మేం ప్రభుత్వంలో చేరబోం. వెలుపలి నుంచే మద్దతు ఇస్తాం. భవిష్యత్‌లో ప్రభుత్వంలో భాగం అవుతామా లేదా..? అన్నది చెప్పలేం. రాష్ట్రపతి పాలనను నివారించేందుకు, ప్రజల తీర్పును నెరవేరేలా చేసేందుకు ప్రభుత్వ ఏర్పాటులో భాగం అవుతున్నాం' అని వీసీకే చీఫ్ తిరుమావళవన్ మీడియాకు వెల్లడించారు. తాము ఇప్పటికీ డీఎంకే నేతృత్వంలోని కూటమిలోనే ఉన్నామని వీసీకే, ఐయూఎంఎల్ వెల్లడించడం గమనార్హం. ఇప్పటికే వామపక్షాలు కూడా క్యాబినెట్ పదవులు వద్దని చెప్పిన విషయం తెలిసిందే. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో చెన్నై సమీపంలో టీవీకే ఎమ్మెల్యేలు ఉంటున్న రిసార్ట్ బయట భద్రతను భారీగా పెంచారు. ప్రస్తుతం విజయ్‌కు మద్దతు ఇస్తున్న సభ్యుల సంఖ్య 120కి చేరింది. పార్టీల వారీగా సంఖ్యాబలం ఇలా ఉన్నాయి. టీవీకే : 107, కాంగ్రెస్ : 5, సీపీఐ : 2, సీపీఎం : 2, వీసీకే : 2, ఐయూఎంఎల్: 2 ఉన్నాయి.

# కేరళంపై కాంగ్రెస్ మల్లగుల్లాలు

కరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయఢంకా మోగించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పర్యటించిన ఏఐసీసీ పరిశీలకులు ముకుల్ వాస్నిక్, అజయ్ మాకెన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు శుక్రవారం నివేదిక సమర్పించారు. ఈ క్రమంలోనే శనివారం సాయంత్రం 4 గంటలకు ఖర్గే నివాసంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి రాహుల్ గాంధీ, కేపీసీసీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్, సీఎం పదవి రేసులో ఉన్న వీడీ సతీషన్, కేసీ వేణుగోపాల్, రమేశ్ చెన్నితల హాజరయ్యారు. కీలక సమావేశం ముగిసిన అనంతరం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షీ మీడియాతో మాట్లాడారు. సీఎం అభ్యర్థి ఎవరనే దానిపై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని, పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు సంయమనం పాటించాలని కోరారు. నాయకత్వ ఎంపికపై అధిష్ఠానం సమష్టిగా నిర్ణయం తీసుకుంటుందన్నారు. మరోవైపు సీఎం ఎవరనేది ప్రకటించే ముందు మరోసారి చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# రైతులంటే పట్టింపులేని సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)



సిద్దిపేట,మే9(ఆర్ఎన్ఎ): అకాల వర్షాల వల్ల రైతులు చాలా నష్టపోతున్నారని.. కానీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి రైతులపై పట్టింపు లేదని.. మూడు పంటలకు రైతుబంధు కూడా ఇవ్వలేదని హరీశ్ విమర్శించారు. ఢిల్లీకి లేఖలు రాయడం మాని, వెంటనే పండిన పంటను కొనుగోలు చేయాలని సూచించారు. శనివారం సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు మండలం అల్లిపూర్ సొసైటీ వద్ద పొద్దు తిరుగుడు, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు బాధపడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క రివ్యూ మీటింగ్ కూడా పెట్టలేదని విమర్శించారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం కోతల సీజన్ వచ్చినప్పుడల్లా రివ్యూ మీటింగ్‌లు పెట్టి రైతుల అవసరాలన్నీ తీర్చేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం సీఎంతో పాటు మంత్రులు కూడా రివ్యూ చేసిన పాపాన పోలేదని మండిపడ్డారు. వడ్లు, పొద్దు తిరుగుడు, మక్కలు ఎలా కొనుగోలు చేస్తున్నారో చూడడానికి ఒక్క మంత్రి కూడా రైతుల దగ్గరికి రాలేదని మాజీ మంత్రి మండిపడ్డారు. ప్రభుత్వానికి రైతుల కంటే ముఖ్యమైన పని మరేముంటుందని ప్రశ్నించారు. సిద్దిపేట, చిన్నకోదూరు మండలాల్లో సన్‌ఫ్లవర్ రైతులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అని తేడా లేకుండా రైతులు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి పంట మార్పిడి చేయాలని చెబుతున్నారని.. పంట మార్పిడి చేస్తే కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా సూర్యాపేట, సిద్దిపేట, జాలి తదితర ప్రాంతాల్లో వడ్లను బి గ్రేడ్ పేరుతో, తరుగు పేరుతో రైతులకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. 'రేవంత్ రెడ్డి.. మాటలు బంద్ చేసి ఐకేపీ సెంటర్ దగ్గరికి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడాలి. 40 రోజులుగా సన్‌ఫ్లవర్ కొనుగోలు చేయకపోవడంతో పంటకు చెదలు పడుతున్నాయి' అని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.




# బండికి సన్ స్ట్రోక్

(మొదటి పేజీ తరువాయి)



స్పీడ్ బ్రేకర్లు అడ్డువచ్చాయి. సంజయ్ కుమారుడు సాయి భగీరథ్.. ఊహించని కేసులో ఇరుక్కున్నారు. భగీరథ్ పై హైదరాబాద్ లో పోక్సో కేసు నమోదైంది. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడన్న ఫిర్యాదు రావడంతో పోలీసులు అతనిపై ఈ కేసు నమోదు చేశారు. సరిగ్గా ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు వస్తున్న సందర్భంలోనే ఈ పరిణామం చోటుచేసుకోవడం అటు బండి సంజయ్ తోపాటు బీజేపీ వర్గాలకు ఇబ్బందికర పరిణామంగా మారింది. అయితే ఓ యువతి తల్లి తన కూతురిని ఎరగా వేసి.. తనపై హనీ ట్రాప్ కు పాల్పడిందంటూ సంజయ్ కుమారుడు అంతకు ముందురోజే కరీంనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

రాజకీయాల్లో పేరున్న నేతలకు కుటుంబం నుంచే సమస్యలు ఎదురవడం తరచుగా చూస్తూనే ఉంటాం. తండ్రి పేరు ప్రఖ్యాతులను అడ్డం పెట్టుకొని.. కుమారులు ఇష్టారాజ్యంగా ప్రవర్తించడం, అక్రమాలకు పాల్పడటం, దాంతో 'సన్ స్ట్రోక్' తగిలి తండ్రి రాజకీయ జీవితం ఇబ్బందుల్లో పడటం ఇప్పటికి చాలామంది నేతల విషయంలో జరిగింది. తాజాగా ఈ సన్ స్ట్రోక్.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కి తగిలింది. ఆయన కుమారుడు బండి సాయిభగీరథ్.. ఓ మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడనే ఆరోపణలు వచ్చాయి. మైనర్ అయిన తన కుమార్తెకు మద్యం తాగించి, లైంగిక దాడి చేశారని, దీంతో రెండుసార్లు ఆత్మహత్యకు పాల్పడిందని అమ్మాయి తల్లి ఆరోపిస్తున్నారు. 17 ఏళ్ల వయసున్న బాలికకు డ్రగ్స్ అలవాటు చేయించారని, క్రమంగా ఆల్కహాల్ కూడా తాగడం నేర్పించారని చెప్పారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌తో పాటు పర్యాటక ప్రాంతాల్లో యువతిపై లైంగిక దాడి జరిగినట్లు తెలిపారు. తమకు న్యాయం చేయాలంటూ బాధితురాలి తల్లితండ్రులు శుక్రవారం మేడ్చల్ జిల్లాలోని పేట్ బషీరాబాద్ పోలీసులను ఆశ్రయించారు. కేసు పెట్టకపోవడంతో స్టేషన్ ఆవరణలో ఆరు గంటల పాటు హైడ్రామా నడిచింది. కేసు కట్టకపోతే కోర్టును ఆశ్రయిస్తామని తల్లిదండ్రులు తీవ్రంగా హెచ్చరించడంతో ఫిర్యాదు తీసుకుని, కేసు నమోదు చేశారని అంటున్నారు.

**హనీట్రాప్ చేసి వేధిస్తున్నారు..**

మైనర్ బాలిక ఓవైపు హైదరాబాద్ లో ఫిర్యాదు చేస్తే.. అంతకన్నా ముందే బండి సంజయ్ కుమారుడు కరీంనగర్ లో ఆ బాలికపై, ఆమె తల్లిపై ఫిర్యాదు చేశారు. ఆ అమ్మాయి తనతో స్నేహం చేసిందని, ఫంక్షన్లు, కుటుంబంలో జరిగే శుభ కార్యాలకు తనను పిలిచేదని వివరించాడు. ఆమెతో కలిసి పవిత్ర పుణ్య క్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలు తిరిగానని పేర్కొన్నారు. కొద్ది నెలల తరువాత పెళ్లి చేసుకోవాలని యువతి తల్లిదండ్రుల నుంచి ఒత్తిడి పెరిగిందని, దీంతో పాటు పెద్ద ఎత్తున డబ్బులు కూడా డిమాండ్ చేశారని పేర్కొన్నారు. అడిగినంతగా డబ్బులు ఇవ్వకపోతే క్రిమినల్ కేసులు పెడతామని, ఇద్దరూ శారీరకంగా కలిసినట్లు ఫిర్యాదు చేస్తామని బెదిరించారని తెలిపారు. బెదిరింపులు తట్టుకోలేక రూ.50వేలు అమ్మాయి తండ్రికి చెల్లించానని పేర్కొన్నారు. ఈ డబ్బులతో సంతృప్తి చెందకపోగా మరో రూ.5 కోట్లు తన నుంచి డిమాండ్ చేశారని, లేదంటే ఆత్మహత్య చేసుకుంటానని అమ్మాయి తల్లి బెదిరింపులకు దిగిందని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. భగీరథ్ ఇచ్చిన ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న కరీంనగర్ టౌ టౌన్ పోలీసులు శుక్రవారం సాయంత్రం అమ్మాయితో పాటు ఆమె తల్లిదండ్రులపై కేసు నమోదు చేశారు. ఇద్దరూ పరస్పరం ఫిర్యాదు చేసుకోవడం, కేసులు నమోదైన నేపథ్యంలో.. అసలు వాస్తవమేంటన్నది తెలియని పరిస్థితి నెలకొంది. కానీ, ఈ అంశం కేంద్ర మంత్రి బండి సంజయ్ కు తలవంపులు తెస్తుందని, రాజకీయంగా తీరని నష్టం కలిగిస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గతంలోనూ సాయి భగీరథ్.. మహేంద్ర యూనివర్సిటీలో సహచర విద్యార్థిపై దాడి చేసి వివాదాస్పదమయ్యాడు. యూనివర్సిటీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుండిగల్ పోలీసులు అప్పట్లో భగీరథ్ పై కేసు నమోదు చేసి, నోటీసులు ఇచ్చారు. తాజా ఘటనతో బండి సంజయ్ కి రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితి నెలకొంది.

## మోదీ టూర్ నుంచి బండి సంజయ్ ఔట్

ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన వేళ బండి సంజయ్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆయన కుమారుడు సాయి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు తీవ్ర చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో మోదీ కార్యక్రమం నుంచి దూరం పెట్టారు. బీజేపీ పెద్దలు, స్థానిక నేతలు పెద్ద ఎత్తున పాల్గొనే ఈ కార్యక్రమంలో బండి సంజయ్ పేరు లేకపోవడం ఇప్పుడు రాజకీయాల్లో సంచలనం రేపుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం మల్కాపూర్ గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే కార్యక్రమంలో మల్కాపూర్ టెర్మినల్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్ర మోదీ జాతికి అంకితం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా, సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రులు హర్దీప్ సింగ్ పూరి, కిషన్ రెడ్డి, సురేశ్ గోపీ పేర్లతో పాటు స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్లను ప్రచురించారు. కానీ కేంద్రమంత్రి బండి సంజయ్ పేరును ప్రచురించలేదు. ఆఖరి క్షణంలో ఆయన పేరును తీసేసినట్లుగా బీజేపీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభలో బండి సంజయ్ పాల్గొంటారా? లేదా? అనేది చూడాల్సి ఉంది.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

# ఎడిటోరియల్


4
ఆదివారం
10-5-2026

## ఎడిటోరియల్

# మ్యాజిక్ ఫిగర్ లేకపోవడం గవర్నర్ తప్పా?

రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, చట్టాలు, శాసనసభ, లోక్‌సభ అంటే తెలియని వారంతా..ఇప్పుడు చట్టసభలకు ఎన్నికవుతున్నారు. భారత ప్రజాస్వామ్యంలో ఉన్న వెసలుబాటు కారణంగా ఎవ్వరైనా చట్టసభలకు ఎన్నిక కావచ్చు. ఎన్నికయ్యాక అయినా చట్టాలు, రాజ్యాంగ గురించి తెలుసుకుంటే బాగుండేది. కానీ అలా జరగడం లేదు. డబ్బులు, పలుకుబడి, మందబలం ఉంటే ప్రజాప్రతినిధులు అవుతున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే ఏమీ తెలియకండా బయట ఉండేవారు చట్టాల గురించి, రాజ్యాంగం గురించి మాట్లాడేస్తున్నారు. తమిళనాడు విషయంలో ఇదే జరుగుతోంది. టివికె పార్టీ పార్టీ పెట్టి,108 సీట్లు నెగ్గి, అత్యధిక మెజార్టీ సీట్లతో విజయ్ ముందున్నారు. ఆయన ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే 118 సీట్లు ఉండాలి. కేవలం అందరికన్నా మెజార్టీ సాధిస్తే లేదా అతిపెద్ద పార్టీగా అవతరిస్తే ప్రభుత్వం ఏర్పాటు చేయాలని రూల్ ఏమీ లేదు. 118 సీట్లకు సంబంధించి మద్దతు పత్రాలను సమర్పించాలని గవర్నర్ విశ్వనాథ్ కర్లేకర్ కోరడంలో కూడా వింతేమీ లేదు. మద్దతు ఉందని తెలిస్తే తప్పకుండా ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించాల్సిందే. అలా కాకుండా అతిపెద్ద పార్టీగా గెలిచాం కనుక ప్రభుత్వ ఏర్పాటుకు పిలవాలని గవర్నర్‌ను డిమాండ్ చేయడం సరికాదు. అలాగే గవర్నర్‌ను నిందించడం అంతకన్నా సరికాదు. అందుకే చట్టం, రాజ్యాగం తెలియని నటులు ప్రకాశ్ రాజ్, విశాల్, కాంగ్రెస్ నేతలు గవర్నర్ తీరును తప్పు పడుతున్నారు. వీరంతా బిజెపి వ్యతిరేకులు కనుక గవర్నర్‌ను తప్పు పడుతున్నారు. గతంలో అనేక రాష్ట్రాల్లో ఇలా మద్దతు ఉన్నా లేకున్నా ప్రభుత్వాల ఏర్పాటుకు పిలిచి, బొక్కబోర్లా పడ్డ సంఘటనలు ఉన్నాయి. అలాగే హార్స్ ట్రేడింగ్ జరగడం చూశాం. కాబట్టి గవర్నర్ అనుసరించిన విధానమే రాజ్యాంగబద్ధం. అందుకే ఎన్నికల ఫలితాలు వచ్చి ఐదు రోజులు కావస్తున్నా.. వ్యవహారం ముందుకు కదలడం లేదు. టివికె అధినేత విజయ్‌కు మద్దతు ఇచ్చే వారు లేఖలు సమర్పించి ఉంటే ఈ పంచాయితీ రాదు. తమిళనాడు రాజకీయం రసకందాయంలో పడడానికి హంగ్ ఏర్పడడమే ప్రధాన కారణం. అలాగే గట్టిగా ఏ ఒక్క పార్టీ కూడా మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించలేదు. ఐదు సీట్లు కాంగ్రెస్ మాత్రమే ప్రకటించింది. అదికూడా మద్దతు లేఖ సమర్పించలేదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఏ ఒక్క పార్టీ, కూటమికి మెజారిటీ రాకపోవడంతో ప్రభుత్వ ఏర్పాటులో ప్రతిష్టంభన ఏర్పడింది. దీనికి గవర్నర్ తప్పు కాదు.ఆయన బిజెపి మనిషి కనుక ఇలా చేశారని అనేవాళ్లు మూర్ఖులు తప్ప మరొకరు కాదు. 234 సీట్లున్న తమిళనాడు అసెంబ్లీలో సినీ హీరో విజయ్ నేతృత్వంలోని టీవీకే 108 స్థానాల్లో గెలిచి మెజారిటీకి కాస్తా దూరంలో నిలిచి పోయారు. స్టాలిన్ నాయకత్వం లోని డీఎంకే కూటమి 73 స్థానాలకు పరిమితం కాగా, పళనిస్వామి నేతృత్వంలోని అన్నా డీఎంకే కూటమి 53 స్థానాలు గెలుచుకున్నది. ఈ మూడింటిలో ఏవో రెండు పార్టీలు కలిస్తే తప్ప ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం లేదు. ఎవరికి వారే భీష్మించుకొని కూర్చోవడంతో కొత్త ప్రభుత్వం ఏర్పాటు ఆగిపోయింది. గవర్నర్‌ను విజయ్ సంప్రదించినా ఫలితం దక్కలేదు. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలంటే మ్యాజిక్ ఫిగర్ సభ్యుల మద్దతు తప్పనిసరి అని గవర్నర్ స్పష్టంచేశారు. దీంతో తమిళనాడులో సీఎం పీఠం ఎవరిది అనే తీవ్ర ఉత్కంఠ దేశవ్యాప్తంగా నెలకొన్నది. బీహార్‌లో 2005 ఎన్నికల్లో జేడీయూ, ఆర్జేడీ, ఎల్‌జేపీలో ఏ పార్టీ కూడా మ్యాజిక్ ఫిగర్ దాటలేదు. దీంతో అక్కడ ప్రభుత్వ ఏర్పాటులో ప్రతిష్టంభన నెలకొన్నది. తాము ఎవరికీ మద్దతిచ్చేది లేదని మూడు పార్టీల నేతలు భీష్మించుకున్నారు. విధి లేని పరిస్థితుల్లో గవర్నర్ బూటాసింగ్ రాష్ట్రపతి పాలనకు సిఫారసు చేశారు. అసెంబ్లీ రద్దు చేశారు. వ్యవహారం కోర్టు దాకా వెళ్లింది. ప్రతిష్టంభన పేరుతో అసెంబ్లీని రద్దు చేయడం అప్రజాస్వామికమని సుప్రీంకోర్టు తప్పుపట్టింది కానీ అప్పటికే రద్దయిన అసెంబ్లీ పునరుద్ధరించలేదు. ఆరునెలలకే అసెంబ్లీ ఎన్నికలు జరిగి జేడీయూ అధికారంలోకి వచ్చింది. సర్కారియా కమిషన్ సిఫారసుల ప్రకారం గవర్నర్ తొలుత మెజారిటీ సాధించిన పార్టీకి లేదా ప్రీపోల్ సంకీర్ణానికి అవకాశం ఇవ్వాలి. లేదా ఎన్నికల తర్వాత ఏర్పడ్డ సంకీర్ణానికి అవకాశం ఇచ్చి బలపరీక్షకు పురమాయిం చాలి. సర్వసాధారణంగా జరుగుతున్న తంతు ఇదే. ఎన్నికల్లో ఎవరికీ మెజారిటీ రాని సందర్భంలో అత్యధిక స్థానాలు గెలిచిన పార్టీని ప్రభుత్వం ఏర్పాటు కోసం ఆహ్వానించ వచ్చునా లేదా అన్న విషయంలో మాత్రం గవర్నర్లు ఒక్కొక్క సందర్భంలో ఒక్కొక్క విధంగా నిర్ణయాలు తీసుకున్నారు. అలా తీసుకున్న సందర్భం లో విమర్శలు కూడా ఎదుర్కొన్నారు. ఇలా గోవా, కర్నాటక, మహారాష్ట్రల్లో తలబొప్పి కట్టిన సంఘటనలు ఉన్నాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 164 నిబంధన ప్రకారం ముఖ్యమంత్రిని గవర్నర్ నియమిస్తారు. ముఖ్యమంత్రి సలహాపై ఇతర మంత్రులను నియమిస్తారు. గవర్నర్ అభీష్టం ఉన్నంతకాలం వారు పదవిలో ఉంటారు. ఈ మేరకు గవర్నర్‌లు అంతా ఒకే రీతిన వ్యవహరించారు. కానీ ఎన్నికల్లో హంగ్ ఏర్పడితే ముందుగా ఎవరిని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలన్న విషయంలో ఒక విధానం అంటూ లేకుండా పోయింది. అక్కడే గవర్నర్ల విచక్షణాధికారం చట్టాన్ని అపహాస్యం చేసిన సందర్భాలు చూశాం. రాజకీయ నేతలను గవర్నర్లుగా నియమించడం మొదలయ్యాక విచక్షణాధికారం ఆయా పార్టీల విధానాలకు అనుగుణంగా మారింది. ఇలాంటి దుష్ట సంప్రదాయాలను కాంగ్రెస్ పార్టీ మొదలు పెట్టింది. బిజెపి కొనసాగిస్తోంది. అత్యధిక స్థానాలు గెలుచుకున్న పార్టీని ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలా వద్దా అనే విషయంలో ఒక స్పష్టత ఇస్తే తమిళనాడు వంటి వివాదాలు భవిష్యత్తులో తలెత్తవు. ఆ దిశగా కేంద్రం రాజ్యాంగ సవరణ చేస్తే మరీ మంచిది. డీఎంకే, అన్నాడీఎంకే కూటములు ప్రభుత్వ ఏర్పాటుకు ముందుకు రాని నేపథ్యంలో విజయ్‌కి గవర్నర్ అవకాశం ఇస్తే పెద్దగా అభ్యంతరాలు ఎందుకని చాలామంది ప్రశ్నిస్తున్నారు. కానీ ఇక్కడా గవర్నర్ తన పరిధి మేరకు, రాజ్యాంగ బద్ధంగానే మద్దతు లేఖలు కోరారు. అందులో తప్పుకూడా లేదు.

# నిద్రపోయే వేళ కాదిది... నిప్పులా రగిలే సమయమిది!



**భారతమాత పిలుపు వినిపిస్తోంది. ఆ పిలుపు కేవలం గాలిలో తేలిపోయే మాటలు కాదు అది హృదయాల లోతుల నుండి వస్తున్న ఆర్తనాదం, ఒక గంభీరమైన హెచ్చరిక. ఈ దేశం నిద్రపోతున్న వారి కోసం ఆగదు. కాలచక్రం ఎవరి కోసమూ వేచి చూడదు. ఈ చరిత్ర సోమరితనాన్ని క్షమించదు, అలసత్వాన్ని ఆదరించదు. ఈ మట్టి ఈ పుణ్యభూమి వేల ఏళ్ల నాటి సంస్కృతిని, రక్తంతో నీరు పోసి ప్రాణాలు అర్పించిన వీరుల వారసత్వాన్ని తన గర్భంలో మోస్తోంది.**

ఇప్పుడు ఆ మట్టి మళ్ళీ పిలుస్తోంది. నిద్రావస్థలో ఉన్న చైతన్యాన్ని మేల్కొలిపి, చీకటిని చీల్చుకుంటూ వెలుగులు నింపమని, ఈ మహోన్నత జాతిని పురోగతి వైపు నడిపించమని గర్జిస్తోంది.ఈ రోజు మనం అద్దం ముందు నిలబడి ఒక కఠోరమైన, నిష్కర్షయైన ప్రశ్న వేసుకోవాలి మనమెవరం? మన పూర్వీకులు అజేయమైన పోరాటాలు చేసి, ప్రాణత్యాగాలతో సంపాదించి ఇచ్చిన ఈ స్వాతంత్ర్యాన్ని కేవలం ఒక భోగ వస్తువులా అనుభవిస్తూ, సమాజానికి ఏమీ తిరిగి ఇవ్వకుండా, కుర్చీలలో కూర్చుని కాలక్షేపం చేస్తున్నామా? లేదా ఈ జాతిని మళ్ళీ ప్రపంచ యవనికపై ఉన్నత శిఖరాలకు తీసుకెళ్ళాలని నిప్పులా మండే ఆకాంక్షతో, రాత్రింబవళ్ళూ అలుపు తెలియక శ్రమిస్తున్నామా? ఈ ప్రశ్నకు జవాబు ఏ పుస్తకంలోనూ దొరకదు అది మీ అంతరాత్మలోనే ఉంది.వీరుడు మరణిస్తాడు కానీ అతని స్ఫూర్తి శాశ్వతంగా జీవిస్తుంది. సోమరి జీవిస్తాడు కానీ అతని ఉనికి మరుసటి రోజే మరుగుపడిపోతుంది.

చరిత్ర పుటలను తిరగేస్తే ప్రతి యుగంలోనూ రెండు రకాల మనుషులు కనిపిస్తారు. ఒక వైపు వయస్సు మళ్ళినా, ఎముకలు కుళ్ళినా, మనసు మొద్దుబారినా, నాకేం చేతనవుతుంది? అంతా అయిపోయింది అని నిరాశ నిస్పృహలతో కూర్చున్న సోమరులు. వీరి జీవితాలు సార్థకత లేని ప్రయాణాలు. వీరి నిట్టూర్పులు ఈ జాతి అభివృద్ధికి పెద్ద భారం. వీరి ఉనికి సమాజ పురోగతికి అడ్డంకి మాత్రమే. వీరు జన్మించారు, తిన్నారు, నిద్రపోయారు అంతే. అంతకు మించి ఈ జగత్తుకు వీరు ఇచ్చింది శూన్యం. వీరి పేర్లు కాలగర్భంలో కలిసిపోతాయి, వీరి జ్ఞాపకాలు గాలితో పాటే వెళ్ళిపోతాయి.

మరో వైపు నెత్తురు మండే యవ్వనం, శక్తి నిండిన బాహువులు, ఆదర్శాలు గుండెల నిండా నింపుకున్న వీరులు. వీరి నిద్ర కూడా వ్యక్తిగత సుఖం కోసం కాదు, జాతి సేవలో భాగంగా పొందే విశ్రాంతి మాత్రమే. వీరి శరీరంలోని ప్రతి రక్తపు బొట్టు, నుదుటి మీద పడే ప్రతి చెమట చుక్క ఈ దేశ మట్టిలో కలిసి, ఒక నవతరానికి పునాది వేస్తుంది. ఈ వీరులు, ఈ కర్మయోగులే ఈ దేశానికి అసలైన జీవనాళాలు. వారు పరిస్థితులకు లొంగరు, అడ్డంకులకు తలవంచరు. వారి ముందు పర్వతాలు అడ్డం నిలిచినా పిండి చేస్తారు, సముద్రాలు ఎదురైనా చీల్చుకుంటూ వెళ్తారు.మన చరిత్రను ఒక్కసారి మనోనేత్రంతో చూడండి. ఆ దృశ్యాలు రక్తాన్ని వేడెక్కిస్తాయి.చంద్రశేఖర్ ఆజాద్ శత్రువు తుపాకి గుండుకు చిక్కడం ఇష్టం లేక, ఆఖరి క్షణంలో తనను తాను కాల్చుకుని స్వతంత్రుడిగానే ప్రాణాలు విడిచిన ధీశాలి.భగత్ సింగ్ మృత్యువు కళ్ళముందు కనిపిస్తున్నా, ఉరికంబం దగ్గర చిరునవ్వుతో 'ఇంక్విలాబ్ జిందాబాద్' అని నినదించిన విప్లవ వీరుడు.అల్లూరి సీతారామరాజు కేవలం విల్లు, అమ్ములతో మన్యం అడవులలో బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన తెలుగు తేజం.కొమరం భీమ్ "జల్, జంగల్, జమీన్" అనే నినాదంతో గిరిజన గొంతుకై నిలిచిన పోరాట యోధుడు.వీరంతా సోమరులా? కాదు! వీరు నిరాశకు లొంగిన వారా? అంతకంటే కాదు! వీరిలో జ్వాల రగిలింది, వీరి శక్తి ఉప్పొంగింది. అందుకే వీరు కాలాతీత వ్యక్తులుగా నిలిచిపోయారు. స్వామి వివేకానంద గర్జించారు.లేవండి, మేల్కొనండి, లక్ష్యం చేరుకునే వరకు ఆగకండి! ఇది కేవలం ఒక ఉటంకింపు కాదు, ఒక మృతప్రాయమైన జాతిని నిద్రలేపిన మంత్రం. మహాత్మా గాంధీ చెప్పారు,నువ్వు చేసే పని ఎంత చిన్నదైనా పర్వాలేదు, కానీ దాన్ని పరమ పవిత్రంగా, నిబద్ధతతో చేయి. ఈ మాటలు మన జీవితాల్లో ప్రతిబింబించాలి.నేడు మన చుట్టూ ఏం జరుగుతోంది? యువత అత్యంత విలువైన కాలాన్ని మొబైల్ ఫోన్ల మాయా ప్రపంచంలో, అనవసరమైన వినోదాల్లో హరిస్తోంది. కొందరు అవకాశాలు లేవు అని సాకులు వెతుక్కుంటూ ఇళ్లలో ముసుగు పెట్టి పడుకుంటున్నారు. మరికొందరు ప్రతి చిన్న సమస్యకు ప్రభుత్వాన్ని, వ్యవస్థను నిందిస్తూ బాధ్యత నుండి తప్పించుకుంటున్నారు. కానీ గుర్తుంచుకోండి, ఏ మహాపురుషుడూ ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురుచూడలేదు. ప్రతికూల పరిస్థితులను అనుకూలంగా మార్చుకోవడమే అసలైన వీరత్వం.సోమరితనం అనేది ఒక నెమ్మదిగా పని చేసే విషం. అది మనిషిని శారీరకంగా కాకపోయినా, మానసికంగా చంపేస్తుంది. ఎముకలు కుళ్ళిన వారు ఎంత కాలం బతికినా, అది ఒక శవం కదులుతున్నట్లే ఉంటుంది. వారి జ్ఞాపకాలు ఎవరికీ వెలుగునివ్వవు. కానీ ఒక వీరుడు తన కృషితో చరిత్రలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుంటాడు. గ్రామాలు అతని కథలు చెప్పుకుంటాయి, తరాలు అతని అడుగుజాడలను వెతుక్కుంటాయి.

సైనికులారా లేవండి! సైనికుడంటే కేవలం సరిహద్దులో తుపాకి పట్టిన వాడే కాదు. ఈ దేశ ప్రగతి కోసం పాటుపడే ప్రతి ఒక్కరూ సైనికులే.ఒక ఉపాధ్యాయుడు జ్ఞానాన్ని అందిస్తూ అజ్ఞానాన్ని పారద్రోలే విద్యా సైనికుడు.ఒక వైద్యుడు ప్రాణాలు కాపాడుతూ యమధర్మరాజుతో పోరాడే ఆరోగ్య సైనికుడు.ఒక రైతు మట్టిలో మాణిక్యాలు పండిస్తూ ఆకలిని తీర్చే అన్న సైనికుడు.ఒక శాస్త్రవేత్త కొత్త ఆవిష్కరణలతో దేశ కీర్తిని పెంచే విజ్ఞాన సైనికుడు.మీలో ఆ సైనిక స్ఫూర్తి రగిలిపోవాలి. నేను నా దేశం కోసం, నా జాతి కోసం పని చేస్తున్నాను అనే గర్వం మీ కళ్ళలో కనిపించాలి. రాత్రింబవళ్ళు ఆ స్ఫూర్తి జ్వాల మీ లోపల తగులబడుతూనే ఉండాలి. ప్రపంచం వేగంగా మారుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్పేస్ టెక్నాలజీ వంటి రంగాల్లో విప్లవాలు వస్తున్నాయి. ఈ సమయంలో మనం సోమరిగా కూర్చుంటే, రాబోయే తరాలకు మనం సమాధానం చెప్పుకోలేం. మన సోమరితనం వల్ల మన పిల్లల భవిష్యత్తు అంధకారం కాకూడదు.ఈ జాతి మేల్కొనే వేళ వచ్చింది. ఆకాశం సాక్షిగా, ఈ మట్టి సాక్షిగా నెత్తురు మండే సైనికులారా, ముందుకు రారండి!

సోమరితనాన్ని వదిలించుకోవడానికి రేపు అనే ముహూర్తం కోసం ఎదురు చూడకండి. ఆ నిర్ణయం ఇప్పుడే, ఈ క్షణమే తీసుకోండి. భయాన్ని దహించండి, నిరాశను పారద్రోలండి. పరిస్థితులు మీకు అనుకూలంగా లేకపోతే, కొత్త పరిస్థితులను సృష్టించండి. మీలో నిద్రిస్తున్న ఆ సింహాన్ని మేల్కొలపండి.ఈ మట్టి మీ అడుగుల సవ్వడి కోసం ఎదురుచూస్తోంది. ఈ ఆకాశం మీ విజయ పతాకను ఎగురవేయాలని ఆశపడుతోంది. మన పూర్వీకులు రక్తం ధారపోశారు, మనం కనీసం స్వేదం ధారపోద్దాం. వారు దేశం కోసం మరణించారు, మనం దేశం కోసం జీవిద్దాం. అది మాత్రమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి.ఎముకలు కుళ్ళిన, వయస్సు మళ్ళిన, ఆలోచనా శక్తిని కోల్పోయిన సోమరులకు ఈ చరిత్రలో చోటు లేదు. కానీ నెత్తురు మండే, శక్తులు నిండే, ఆదర్శాలతో రగులుతున్న సైనికులారా రారండి! ఈ భవిష్యత్తు మీది, ఈ విజయం మీది. ఈ దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపే బాధ్యతను భుజానికెత్తుకోండి.మనం కేవలం మనుషులం కాదు, మనం ఒక గొప్ప జాతి వారసులం. ఈ జాతి తేజస్సు ఆచంద్రార్కం వెలుగుతూనే ఉండాలి. ఆ వెలుగుకు ఇంధనంగా మారుదాం, ఈ నవభారత నిర్మాణంలో భాగస్వాములమవుదాం!జయహో భారత్! జయహో తెలుగు వీరులు! వందేమాతరం!



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# తమిళనాట భేతాళ ప్రశ్నలు ?

తమిళనాట ప్రతిష్ఠంభనకు చిన్న పార్టీలు ఆడుతున్న పెద్ద డ్రామాలు కలుషిత రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. లెఫ్ట్ పార్టీలు, ముస్లిం పార్టీ సహా ఇతర చిన్న పార్టీలు ఒకటి అరా సీటు సంపాదించినా బేరాలాడుతున్న తీరు వల్ల తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటుకు ఆటంకాలు వస్తున్నాయి. ఈ క్రమంలో తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. టీవీకేకు ఏఎంఎంకే మద్దతు ఇచ్చినట్లు వస్తున్న వార్తలను ఆ పార్టీ అధినేత దినకరన్ తోసిపుచ్చారు. తమ ఎమ్మెల్యే మద్దతిస్తున్నారని పేర్కొంటూ గవర్నర్‌కు టీవీకే నేతలు జిరాక్స్ కాపీ ఇచ్చినట్లు తెలుస్తోందన్నారు. అయితే, అసలైన లేఖ ఎక్కడుందో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అది లభిస్తేనే వాస్తవాలు బయటపడతా యన్నారు. లేఖపై తాను సంతకం చేస్తున్నట్లు టీవీకే విడుదల చేసిన వీడియోపై ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ స్పందిస్తూ.. అది కృత్రిమ మేధ ఆధారిత వీడియో అని ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమంటూ టీవీకే అధినేత విజయ్ వరుసగా గవర్నర్‌ను కలుస్తుండటంపై డీఎంకే విమర్శలు గుప్పించింది. గవర్నర్‌ను సంప్రదించడానికి ముందే ఇతర పార్టీల మద్దతును కూడగట్టుకోవాలని సూచించింది. ఎమ్మెల్యేల మద్దతు లేకుండా గవర్నర్‌కు లేఖ ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించింది. రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించా లని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ పేర్కొన్నారు. ప్రజాతీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందే నన్నారు. ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియలో జాప్యం చేయొద్దని.. వెంటనే దీనిని పూర్తిచేయాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ మెజార్టీ లేక ప్రభుత్వ ఏర్పాటులో



ఇబ్బందులు పడుతున్న విజయ్.. త్వరలో వీసీకే చీఫ్‌ను కలవనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈసందర్భంగా తమకు మద్దతు ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది. ప్రజా తీర్పును వమ్ము చేసేలా చిన్న పార్టీలు దోబూచులాడు తున్నాయి. మద్దతుకు ఓకే చెప్పి గవర్నర్‌కు లేఖలు అందించడంలో వెనక్కి తగ్గాయి. దీంతో మెజార్టీ విషయంలో గవర్నర్ సంతృప్తి చెందక పోవడంతో ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియలో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. 234 స్థానాలున్న అసెంబ్లీలో 108 స్థానాల్లో విజయ దుందుభి మోగించింది. అధికారం పొందడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ కు కేవలం పదకొండు స్థానాలు తక్కువ. ఇటువంటి పరిస్థితిలో అసెంబ్లీలో అతి పెద్ద పార్టీగా అవతరించిన పార్టీ నేతను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించడం అన్నది కేవలం ఆనవాయితీ మాత్రమే. గతంలో అటల్ బిహారి వాజ్‌పేయి నాయకత్వంలోని బిజెపికి నాటి రాష్ట్రపతి అటువంటి అవకాశం ఇవ్వడం 13 రోజుల్లో మెజారిటీ రుజువు చేసుకోలేక వాజ్‌పేయి రాజీనామా చేసిన విషయం అందరికీ తెలిసిందే! దేశంలోనూ వివిధ రాష్ట్రాల్లోనూ ఇటువంటి దృష్టాంతాలెన్నో జరిగాయి. అయితే ప్రమాణానాఇకి ముందు మద్దతు లేఖలతో సం÷-యా బలం తెలుసుకోవడం గవర్నర్ విధి. దీనిని ఎవ్వరూ తప్పు పట్టాల్సిన పనిలేదు. తమిళనాడు ప్రజలు విజయ్ నాయకత్వంలోని టివికె పార్టీకి మె.ఆర్టీ సీట్లు కట్టబెట్టారు. ఫలితాలు వచ్చిన మరునాడే అతి పెద్ద పార్టీగా వచ్చిన తమను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ చేసిన విజ్ఞప్తిని గవర్నర్ ఆహ్వానిస్తూనే మద్దతు లేఖలు కోరారు. అయితే విజయ్ కూడా ఈ విషయంలో కొంత డ్రామాలు ఆడుతున్నట్లుగా ఉంది. అయిదు సీట్లున్న కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉన్నప్పటికీ మెజారిటీకి అవసరమైన మద్దతు మాత్రం చూపడం లేదు. తమిళ ప్రజా తీర్పును అమలు చేయడానికి తమిళనాట గందరగోళం సృష్టించాలని తమిళ పార్టీలే యత్నిస్తున్నాయి. వామపక్షాలు బేషరతు నిర్ణయం తీసుకొని టివికె ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ప్రకటించాయి. విసికె మద్దతు లేఖ ఇస్తే మేజిక్ ఫిగర్ చేరుకోవడం సులువవుతుంది. ఈ క్రమంలో తమిళనాడులో నూతన ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా ప్రతిష్టంభన వీడలేదు. విజయ్ నేతృత్వంలోని టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ.. ప్రభుత్వ ఏర్పాటుకు సతమతమవుతోంది. చిన్న పార్టీల మద్దతు ఉందని చెబుతూ మూడు రోజుల్లో మూడుసార్లు గవర్నర్‌ను కలిసినా.. ప్రభుత్వ ఏర్పాటుకు ఆ రాష్ట్ర లోక్‌భవన్ నుంచి పిలుపు రాకపోవడం తమిళ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠగా మారింది.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 10-5-2026


# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం..

## మూడు నెలల్లోపే దరఖాస్తుల కొలిక్కి

## క్లస్టర్ల వారీగా సమస్యల సేకరణ.. అక్కడికక్కడే పరిష్కారానికి ప్రాధాన్యత

## మే నెలాఖరు నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు

## తిరుమలాయపాలెం క్లస్టర్ ప్రజా దర్బార్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తిరుమలాయపాలెం ప్రజా దర్బార్‌లో స్వీకరించే ప్రతి దరఖాస్తును మూడు నెలల కాలపరిమితిలోపు పరిష్కరించేలా పక్కా కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం తిరుమలాయపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు నిర్వహించిన సభల్లో 14,700 దరఖాస్తులు వచ్చాయని ఇందులో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్లు భూ సమస్యలు పింఛన్లు ఉచిత విద్యుత్ కోరుతూ వచ్చినవేనని పేర్కొన్నారు తక్షణమే పరిష్కరించే వీలున్న వాటిని స్పాట్‌లోనే పూర్తి చేస్తున్నామని మిగిలిన వాటిని మూడు నెలల గడువులోపే పరిష్కరించాలని అధికారులను



ఆదేశించినట్లు తెలిపారు.

**మే నెలాఖరు నుంచి రెండో విడత ఇళ్లు**

ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన మొదటి ఏడాదిలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని మంత్రి గుర్తు చేశారు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా లబ్ధిదారులైన మహిళల బ్యాంకు ఖాతాల్లోనే నేరుగా నిధులు జమ చేస్తూ పారదర్శకతకు పెద్దపీట వేశామన్నారు మే నెలాఖరు నుంచి రెండో విడత ఇళ్ల మంజూరు ప్రక్రియను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ధరణి చిక్కుముడులకు 'భూ భారతి' గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ తెచ్చిన తప్పుల వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని మంత్రి విమర్శించారు. ఒకే సర్వే నంబర్‌లోని కొంత భూమి సేకరణ జరిగితే.. మొత్తం నంబర్‌ను నిషేధిత జాబితాలో పెట్టడం వంటి అవకతవకలను సరిదిద్దడానికే 'భూ భారతి' కార్యక్రమాన్ని తీసుకొచ్చామని వివరించారు సాదా బైనామా దరఖాస్తులను పేదలకు న్యాయం జరిగేలా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**ధాన్యం కొనుగోళ్లపై భరోసా**

రైతులు పండించిన ప్రతి గింజను మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవద్దని మంత్రి భరోసా ఇచ్చారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నామని వరితో పాటు మొక్కజొన్నను కూడా పూర్తిస్థాయిలో సేకరిస్తామని తెలిపారు. రైతును రాజును చేయడమే లక్ష్యంగా ఇప్పటికే రూ.2 లక్షల లోపు రుణమాఫీని అమలు చేశామని చెప్పారు. గతంలో రైతులపై బేడీలు వేసిన వారు నేడు కొనుగోలు కేంద్రాల వద్ద విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు ఆత్మ కమిటీ చైర్మన్ జిల్లా స్థాయి అధికారులు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఈనెల 11 వ తేదీ నుండి విద్యా వారోత్సవాలు...

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

## జనగణన రైతు నమోదు ధాన్యం కొనుగొలు విద్యా వారోత్సవాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సిఎస్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుండి నిర్వహించేంచే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి జనగణన, రైతు నమోదు ధాన్యం కొనుగొలు విద్యా వారోత్సవాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సి ఎస్ సమీక్షించగా పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం తహసిల్దార్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్లతో సి ఎస్ మాట్లాడుతూ విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టే వారోత్సవాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను రోజు వారీ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్లకు విద్యాశాఖ ఉన్నతాధికారులు వివరించారు. అంతకుముందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ కి సంబంధించిన పురోగతి పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లు జనాభా స్వీయ గణన కు సంబంధించిన అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సి ఎస్ జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో డిఎస్డీవో సునీల్ రెడ్డి సీపివో శ్రీనివాస్ డిఈవో చైతన్యజైనీ వ్యవసాయ విద్యాశాఖ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్రమోడీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

## దేశం కోసం మోడీ... మోడీ కోసం మనం

## రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయ కార్యదర్శి సాబాద విజయ్‌కుమార్

**గండిపేట(క్రైం మిర్రర్):** నరేంద్రమోడీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం అని రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయ కార్యదర్శి సాబాద విజయ్‌కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత నిర్మాణానికి కంకణబద్ధులైన ప్రధానమంత్రి నరేంద్రమోడీ మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి మే 10న తెలంగాణకు వస్తున్నారన్నారు. ఈ సందర్భంగా రూ.7823 కోట్ల విలువ గల పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి, మరికొన్నింటిని జాతికి అంకితం చేయనున్నారన్నారు. ఇందులో జహీరాబాద్ ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీ, రూ.3175 కోట్ల విలువ గల గుడెబెల్లేరు నుంచి



మహబూబ్‌నగర్ వరకు జాతీయ రహదారి, కాజీపేట--విజయవాడ మూడో లైన్ రైలు మార్గం, పీఎం మిత్ర టెక్స్ టైల్ పార్క్ నిర్మాణ పనుల ప్రారంభం వంటివి ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో బీజేపీ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలంగాణ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. తెలంగాణ అభివృద్ధి పట్ల అమితమైన నిష్ఠ, నిబద్ధత చూపుతున్న ప్రధానమంత్రికి మనస్ఫూర్తిగా సాధర స్వాగతం పలుకుదాంన్నారు. నరేంద్ర మోడీకి కృతజ్ఞతగా నిర్వహిస్తున్న ఈ భారీ బహిరంగ సభలో తెలంగాణ రంగారెడ్డి జిల్లా సకలజనులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వికసిత్ భారత్ లో తెలంగాణ భాగ్యస్వామ్యం సముచితంగా ఉండేలా నరేంద్ర మోడీకి మద్దతు పలికి మన అభివృద్ధి ఆకాంక్షను దేశానికి చాటి చెబుదాన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు గా కొడాలి గోవిందరావు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో::** నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా కొడాలి గోవింద రావు ను నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రకటన విడుదల చేశారు. తనను నమ్మి అధ్యక్షుడు గా నియమించినందుకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి కృతజ్ఞత తెలియజేసారు. నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా కొడాలి గోవింద రావు ను నియమించడం తో ఆపార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ లో కేక్ కట్ చేసిన అనంతరం బాణసంచా పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఇప్పటి వరకు మండల అధ్యక్ష పదవి కాళీగా ఉండటంతో గోవింద రావు ను నియమించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# హైదర్ షాకోట్ 'సహకార' చైర్మన్‌గా రాందాస్ ముదిరాజ్ కొనసాగింపు

## హైకోర్టు తీర్పుతో వెలువడిన ఉత్తర్వులు.. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసిన చైర్మన్



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** సహకార సంఘాల చైర్మన్ల పదవీ కాలం పొడిగింపుపై గౌరవ హైకోర్టు వెలువరించిన చారిత్రాత్మక తీర్పుతో గందరగోళానికి తెరపడింది. ఈ తీర్పు నేపథ్యంలో హైదర్ షాకోట్ సహకార సంఘం చైర్మన్‌గా రాందాస్ ముదిరాజ్ తన పదవిలో కొనసాగనున్నారు. శనివారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తన పదవీ బాధ్యతల కొనసాగింపు పత్రాన్ని అందుకున్నారు. పదవీ బాధ్యతల పత్రాన్ని పొందిన అనంతరం రాందాస్ ముదిరాజ్ తన అనుచరులతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనను శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. సంఘం బలోపేతానికి, రైతులకు అండగా ఉండాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సూచించారు. అనంతరం రాందాస్ ముదిరాజ్ మాట్లాడుతూ.. హైకోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేశారు. న్యాయస్థానం తీర్పుతో రైతులకు సేవ చేసే అవకాశం మళ్లీ లభించింది. ముఖ్యంగా రైతుల సంక్షేమమే ధ్యేయంగా, వారికి అవసరమైన రుణాలు, విత్తనాలు మరియు ఎరువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటాం. మాపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, డైరెక్టర్ సుధాకర్ రెడ్డి మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.
క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.
తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.
న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.
స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.
సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.
సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.
ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.
9393929595

# ప్రధాన రహదారులపై వాహనాలతో స్టంట్లు చేస్తున్న నిందితుల అరెస్ట్



**గండిపేట(క్రైం మిర్రర్):** బహిరంగ రహదారులపై ప్రాణాపాయం కలిగించే విధంగా బైక్ స్టంట్లు చేస్తూ మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న ఆరుగురు నిందితులను రాజేంద్రనగర్ జోన్ టాస్క్‌ఫోర్స్, అత్తాపూర్ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. గత కొంతకాలంగా అత్తాపూర్ నుంచి ఆరాంఘర్ మధ్య ప్రధాన రహదారులపై కొందరు యువకులు ద్విచక్ర వాహనాలతో ప్రమాదకర విన్యాసాలు(స్టంట్లు) చేస్తున్నట్లు పోలీసుల దష్టికి వచ్చింది. వీరు కేవలం తమ ప్రాణాలనే కాకుండా, పాదాచారుల, ఇతర వాహనాదారుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తున్నారు. ట్రిపుల్ రైడింగ్, జిగ్--జాగ్ డ్రైవింగ్, వీలీలు వంటి స్టంట్లు చేస్తూ వాహనాల నుంచి నిప్పురవ్వలు వచ్చేలా రాపిడి చేస్తూ వీరంగం సృష్టిసున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు అత్తాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో దాడులు నిర్వహించి పోలీసులు ఈ ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి నేరానికి ఉపయోగించిన రెండు ద్విచక్ర వాహనాలను, ఆరు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. హసన్‌నగర్‌కు చెందిన సయ్యద్ షాహెద్(19), షేక్ నసీర్‌హుస్సేన్(19), షేక్ జునైద్(18), కాలాపత్తర్‌కు చెందిన మొహమ్మద్ బిన్ ఇసా(17)లు గతంలో బహదూర్‌పురా పిఎస్ పరిధిలో ఇటువంటి బైక్ స్టంట్ల కేసుల్లో నిందితులుగా ఉన్నారన్నారు. కాలాపత్తర్‌కు చెందిన అబ్దుల్ సమద్(20), ఎన్‌టిఆర్‌నగర్‌కు చెందిన మొహమ్మద్ అర్బాజ్ హుస్సేన్‌ఖాన్(22)పై గతంలో అత్తాపూర్ పిఎస్‌లో పోక్సో కేసు నమోదై ఉందన్నారు. నిందితుల వద్ద నుంచి ఆరు మొబైల్ ఫోన్‌లు, రెండు ద్విచక వాహనాలు మైస్ట్రో డీలక్స్ స్కూటీ(టిఎస్ 12ఈసీ0002), డియో స్కూటీ(టిఎస్12ఈఎల్0755) వీటి విలువ రూ.1.50 లక్షలు ఉంటుందని తెలిపారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఈ ఆపరేషన్ నిర్వహించిన రాజేంద్రగనర్ టాస్క్ ఫోర్స్ డీసీపీ వైభవ్‌గైక్వాడ్, అత్తాపూర్ పోలీసులను అభినందించారు. తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలను నిశితంగా గమనిస్తూ ఉండాలని, చట్టవిరుద్ధమైన, ప్రాణాపాయం కలిగించే ఇటువంటి పనులకు దూరంగా ఉండేలా కౌన్సిలింగ్ ఇవ్వాలని పోలీసులు సూచించారు. రహదారులపై ఎక్కడైనా ప్రమాదకర డ్రైవింగ్, బైక్ స్టంట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.



## ప్రధాని నరేంద్రమోడీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి**

**గండిపేట(క్రైం మిర్రర్):** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ప్రధాని నరేంద్రమోడీ బహిరంగ సభను విజయవంతం చేద్దామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. కాటేదాన్‌లోని బీజేపీ కార్యాలయంలో శనివారం ముఖ్యనాయకుల సమావేశంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ చారిత్రాత్మకంగా మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా తెలంగాణకు వస్తున్నారన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ నుంచి పెద్ద ఎత్తున 30 బస్సులు, 150 కార్లు, 3 వేల జన సమీకరణతో బయలుదేరాలని ప్రతి ఒక్కరూ సమయం పాటించాలన్నారు. వాహనాల వద్దకు చేరుకోని తరలివెళ్లి ఘన స్వాగతం పలకాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అదే విధంగా ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్, బబ్లూ, ఎల్.వి.రెడ్డి, పృద్వీరాజ్, బొల్ల రామకృష్ణ, కృష్ణ, జయంతి, అంజమ్మ, ఎండి షకీల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కనకం వారి పెళ్లికి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**నూతన వధూవరులను ఆశీర్వదించి స్పీకర్**



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని ఎస్ గార్డెన్ లో కుల్కచర్ల మండలం తిర్మాలపూర్ గ్రామానికి చెందిన కుల్కచర్ల పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య కుమారుని వివాహ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకలలో హైకోర్టు అడ్వకేట్ కడుమూరు ఆనందం, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, బహుజన నాయకులు రాజలింగం, కోడూరు మండల పిఎసిఎస్ చైర్మన్ సతీష్ రెడ్డి, గండ్వీడ్ మాజీ ఎంపీపీ శాంతి రాగ్యా నాయక్,బిఆర్ఎస్ పార్టీ కుల్కచర్ల మండలం ప్రధాన కార్యదర్శి గజ్జి లక్ష్మయ్య, ఎమ్మార్పీఎస్ కుల్కచర్ల మండల అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, కనకం బచ్చన్న, బొంపల్లి రమేష్, పోతగల కృష్ణ, కొరుదుటి భాను, దొమ్మ రమేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సభకు భారీగా తరలిరండి

**బీజేపీ సీనియర్ నాయకులు జోగేంద్ర పిలుపు**



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** నేడు హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ సీనియర్ నాయకులు జోగేంద్ర పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సభకు తెలంగాణ నలుమూలల నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు హాజరుకానున్నారని తెలిపారు. ప్రధానమంత్రి తెలంగాణ అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కీలక ప్రసంగం చేయనున్నారని చెప్పారు. ప్రతి బూత్ స్థాయి కార్యకర్త సభకు తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. యువత, మహిళలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని బీజేపీకి మద్దతు తెలియజేయాలని జోగేంద్ర పేర్కొన్నారు.

# ప్రజలు సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలి

**కుల్కచర్ల ఎస్సై వి రమేష్ కుమార్**



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:కుల్కచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని కుల్కచర్ల ఎస్సై వి రమేష్ కుమార్ సూచించారు.ప్రస్తుతం బస్సులు, మార్కెట్లు, జాతరలు ఇతర రద్దీ ప్రాంతాలలో సెల్‌ఫోన్ దొంగతనాలు పెరుగుతున్నాయని, దొంగలు ఫోన్ దొంగలించిన వెంటనే అందులో ఉన్న సిమ్ కార్డులను తీసి వేరే మొబైల్ ఫోన్లలో ఉపయోగించి, గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం వంటి యూపీఐ యాప్స్ ద్వారా బాధితుల బ్యాంక్ ఖాతాల్లో ఉన్న డబ్బులను తమ ఖాతాలకు అక్రమంగా బదిలీ చేసుకుంటున్నారని వారు తెలిపారు. 08.05.2026 శుక్రవారం నాడు కుసుమసముద్రం గ్రామానికి చెందిన వడ్డె రాములు మొబైల్ ఫోన్ దొంగిలించబడగా, దొంగలు అతని సిమ్ కార్డు వేరే ఫోన్‌లో ఉపయోగించి అతని బ్యాంక్ ఖాతా నుండి రూ.38,000/-లను వేరే ఖాతాకు ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. బాధితుడు వెంటనే అప్రమత్తమై 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయడంతో రూ.20,000/- మొత్తాన్ని హోల్డ్‌లో ఉంచడం జరిగిందని అన్నారు. ప్రజలు ఈ విధమైన సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు కొన్ని సూచనలు చేశారు. బస్సులు, రద్దీ ప్రాంతాలు, మార్కెట్లలో మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని, మొబైల్ ఫోన్‌కు బలమైన పాస్‌వర్డ్ లేదా ఫింగర్ ప్రింట్ లాక్ పెట్టుకోవాలని అలాగే యాప్స్‌కు ప్రత్యేక పిన్ నెంబర్ ఉంచి ఇతరులతో పంచుకోకూడదని, మొబైల్ పోయిన వెంటనే సంబంధిత సిమ్ కార్డును బ్లాక్ చేయించాలని,ఫోన్ పోయిన వెంటనే బ్యాంక్ యూపీఐ సేవలను తాత్కాలికంగా నిలిపివేయాలని,అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీసులకు సమాచారం ఇవ్వాలని,సైబర్ మోసం జరిగిన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్సై తెలిపారు. అందుకే సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు.

## మనీలాండరింగ్ కేసులో ఇడి దూకుడు

**పంజాబ్ పరిశ్రమల శాఖ మంత్రి సంజీవో అరోరా అరెస్ట్**

చండీఘడ్,మే9:మనీ లాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పంజాబ్ పరిశ్రమల శాఖా మంత్రి సంజీవ్ అరోరాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శనివారం అరెస్టు చేసింది. మోసపూరిత జీఎస్టీ లావాదేవీలతో రూ.100 కోట్ల నగదు అక్రమ రవాణా జరిగినట్టు ఆరోపణలు రావడంతో దర్యాప్తు ప్రారంభించిన ఈడీ తాజాగా మంత్రిని పీఎంఎల్‌ఏ చట్టం కింద అరెస్టు చేసింది. ఢిల్లీ, గురుగ్రామ్, చండీగఢ్‌లోని మంత్రి సంజీవ్ అధికారిక నివాసం సహా మొత్తం ఐదు చోట్ల ఈడీ అంతకుముందు సోదాలు నిర్వహించింది. మంత్రికి సంబంధించిన వ్యక్తులు, కంపెనీల భవనాల్లో కూడా రెయిడ్స్ నిర్వహించిన అనంతరం మంత్రి సంజీవ్‌ను ఈడీ అరెస్టు చేసింది. ఈడీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, మంత్రికి సంబంధించిన వారు ఫేక్ కంపెనీల సాయంతో మొబైల్ ఫోన్ కొనుగోళ్ల పేరిట నకిలీ బిల్లులను సృష్టించారు. ఈ బిల్లుల సాయంతో అక్రమంగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్, జీఎస్టీ రీఫండ్స్, ఇతర ఎగుమతి ఆధారిత ప్రయోజనాలను ÷-లకెయిమ్ చేసుకున్నారు. ఇలా అక్రమంగా వచ్చిన డబ్బును అక్రమంగా దుబాయ్‌కు పంపించి తిరిగి భారత్‌కు తీసుకొచ్చి మనీ లాండరింగ్‌కు పాల్పడినట్టు అధికారులు ఆరోపిస్తున్నారు. వచ్చే ఏడాదిలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మంత్రి అరెస్టు ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ఆప్ నేతలు మాత్రం మంత్రి సంజీవ్ అరెస్టును ఖండిస్తున్నారు. బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థల సాయంతో రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని అన్నారు.

## కాంటావేసిన మొక్కజొన్న బస్తాలను ఎగుమతి చేయాలని రైతుల నిరసన

**సిపిఎం టీఆర్ఎస్ నాయకుల మద్దతు**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** నేలకొండపల్లి మండలంలోని మోటాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో 20 రోజుల క్రితం కాంటావేసిన బస్తాలను నిర్వాహకులు ఎగుమతి చేయకపోవడాన్ని నిరసిస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు టెంటు వేసి నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక సిపిఐ(ఎం), తెలంగాణ రైతు సంఘం, టిఆర్ఎస్ నాయకులు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని రైతుల నిరసనకు సంపూర్ణ సంఘీభావం, మద్దతు తెలిపారు. కొనుగోలు కేంద్రంలో అధికారులు నిర్వాహకులు నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నినాదాలు చేశారు. రెండవ శనివారం సెలవు దినం కావడం అధికారులు లేకపోవడంతో తెలంగాణ రైతు సంఘం, సిపిఐ(ఎం) నాయకులు స్థానిక తహసిల్దార్, ఎస్ఐలను ఫోన్లో సంప్రదించారు. స్పందించిన అధికారులు పై అధికారులతో మాట్లాడి కాంటవేసిన బస్తాలను స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలోని గోదాములకు తరలిస్తామని 30 వేల గన్ని సంచులను కూడా తెప్పిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములును సంప్రదించగా మార్కెట్ కార్యాలయంలో ఉన్న గోదాములను ఖాళీ చేస్తున్నామని కాంటావేసిన బస్తాలను షెడ్లలోనికి కూడా తరలించి ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, ఇంటూరి అశోక్ రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా రంగారావు వీరబాబు స్వామి బ్రహ్మం లక్ష్మీ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా, మండలవారీగా, షాద్నగర్, కేశంపేట, కడ్తాల్, కందుకూరు, కొత్తూరు, తలకొండపల్లి అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈక్రింది నెంబరుకు సంప్రదించగలరు.
Email ID: crimemirrorts@gmail.com
9393 44 6188

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 10-5-2026


# రైతుల పక్షానే ఉన్నా.. దుష్ప్రచారం నమ్మొద్దు

## వైరల్ వీడియోలపై ఇందారం సర్పంచ్ ఫయాజ్ వివరణ





**జైపూర్, మే 8 (క్రైమ్ మిర్రర్):** జైపూర్ మండలం ఇందారం జాతీయ రహదారిపై వరి ధాన్యం కొనుగోలు చేయాలంటూ రామారావుపేట రైతులు చేపట్టిన ఆందోళన సందర్భంగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలపై ఇందారం గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫయాజ్ స్పందించారు. రైతులను తాను దుర్భాషలాడలేదని, అసలు ఘటనను వక్రీకరించి కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.రామారావుపేట రైతులు ధర్నా చేస్తున్నారనే సమాచారం అందగానే అక్కడికి వెళ్లినట్లు ఫయాజ్ తెలిపారు. అంతకుముందే రామారావుపేట సర్పంచ్, ఉపసర్పంచ్‌లు ఫోన్ చేసి లారీలు పంపిస్తున్నామని చెప్పారని పేర్కొన్నారు. అయితే రైతులు లారీల సమస్య కాదని, మిల్లర్లు 43 కిలోలకే ధాన్యం తీసుకుంటామని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారన్నారు.ఈ క్రమంలో అక్కడికి చేరుకున్న సీఐతో కలిసి మిల్లర్లతో మాట్లాడగా.. 41 కిలోలకే ధాన్యం కొనుగోలు చేస్తామని వారు అంగీకరించినట్లు తెలిపారు. అనంతరం రైతులతో మాట్లాడే సమయంలో ఓ రైతు తీవ్ర ఆవేదనతో "40 రోజులుగా కల్లాల్లో ఇబ్బందులు పడుతున్నాం" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారని చెప్పారు. ఆ ఘటనలో కొంత భాగాన్ని మాత్రమే వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని ఆరోపించారు."నేను రైతు బిడ్డను. గ్రామ సర్పంచ్‌గా ప్రజల పక్షాన ఉంటాను. రైతులకు అండగా నిలుస్తాను" అని ఫయాజ్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులపై కూడా విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వ హయాంలో మిల్లర్లకు ప్రోత్సాహం ఇచ్చి రైతులను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. ప్రభుత్వానికి బకాయిలు ఉన్న మిల్లర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడంతోనే ప్రస్తుతం సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు.రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి రైతుల ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వంపై విశ్వాసం ఉంచాలని సూచించారు.

## తమిళనాడులో విజయ్ ఆగమనం
# రాజకీయాల్లో కొత్త సంచలనం

**ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్న విజయ్ కి అభినందనలు..**

**తెలంగాణకు విచ్చేస్తున్న ప్రధానికి స్వాగతం..**

**బీసీ గణనపై కేంద్రం సమాధానం చెప్పాలి**

**చట్టసభల్లో 27% బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేయాలి**

**మహిళా బిల్ లో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలి**

**తెలంగాణ 42% బీసీ రిజర్వేషన్ బిల్లుకు కేంద్రం ఆమోదం తెలపాలని డిమాండ్..**

**దాసు సురేశ్ – వ్యవస్థాపక అధ్యక్షులు బీసీ రాజ్యాధికార సమితి**




**ఎల్బీనగర్ మే 9 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న విజయ్‌కు బీసీ రాజ్యాధికార సమితి తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామని సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ పేర్కొన్నారు. విజయ్ రాజకీయ ఆగమనం దేశ రాజకీయాల్లో పెను సంచలనాలకు సంకేతమని, యువత మరియు మహిళల చొరవతో సాధ్యమైన ఈ రాజకీయ మార్పు ప్రజాస్వామ్యంలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతోందన్నారు. ప్రజలు ఇప్పుడు పాత రాజకీయాలకు కాదు --- ప్రజా ఆశయాలను నెరవేర్చే ప్రత్యామ్నాయ నాయకత్వానికి మద్దతు ఇస్తున్నారని పేర్కొన్నారు. మారుతున్న రాజకీయ పరిస్థితులు తెలంగాణలో అట్టడుగు, బలహీన వర్గాల ఆకాంక్షల సాధనకు అనుకూల వాతావరణాన్ని తీసుకొస్తున్నాయని అన్నారు. ప్రధాన రాజకీయ పార్టీలు ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలను విడిచిపెట్టి, ప్రజల అభీష్టం మేరకు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాలం చెల్లిన రాజకీయ ధోరణులను కొనసాగిస్తే ప్రజలు తిరస్కరించే పరిస్థితి ఏర్పడిందని హెచ్చరించారు. బీజేపీ సైతం దేశంలోని బీసీలను, తెలంగాణ ప్రజల ఆత్మాభిమానాన్ని అవమానించే ధోరణిని తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం, బీసీల హక్కులు, ప్రాంతీయ ఆత్మగౌరవం అంశాలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలన్నారు. దేశవ్యాప్తంగా బీసీ కులాల గణన నిర్వహణ, చట్టసభల్లో బీసీలకు కనీసం 27 శాతం రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ, మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ప్రత్యేక సబ్ కోటా, తెలంగాణ 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం వంటి కీలక అంశాలపై మే 10న హైదరాబాద్ పర్యటన సందర్భంగా ప్రధాని స్పష్టత ఇవ్వాలని దాసు సురేశ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ, బీసీల న్యాయమైన డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఆయన కోరారు.

## మొక్కజొన్న దగ్ధంతో రైతుకు భారీ నష్టం

**కౌలు రైతును ఆదుకోవాలని బిఆర్ఎస్ డిమాండ్**

పెద్దపల్లి,మే9 : ప్రమాదవశాత్తు నిప్పంటుకొని మొక్కజొన్న పంట పూర్తిగా దగ్ధమైన కౌలు రైతు గోపు శ్రీనివాస్‌ను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని మాజీ జెడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ డిమాండ్ చేశారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో అగ్ని ప్రమాదంలో దగ్ధమైన మొక్కజొన్న చేను వారు శనివారం పరిశీలించారు. బాధిత రైతు శ్రీనివాస్ ఎకరంన్నర భూమిని కౌలుకు తీసుకొని మొక్కజొన్న పంట సాగు చేయగా, పంట చేతికొచ్చే సమయంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి పంట పూర్తిగా కాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రమాదంలో సుమారు రూ.1.50 లక్షల మేర పంట నష్టం జరిగినట్లు తెలిపారు. రైతుబంధు సాయం అందక, కౌలు భారంతో ఉన్న రైతుకు ఈ నష్టం కోలుకోలేని దెబ్బ అని, కలెక్టర్, ఎమ్మెల్యే వెంటనే స్పందించి పరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జంగా శ్రీనివాస్ రెడ్డి, సుముఖం రవీందర్ రెడ్డి, నక్కల రాయమల్లు, అల్లం సదయ్య, జంగా సుఖేందర్ రెడ్డి, శ్రీనివాస్, పెంట రవి,జంగ రాజిరెడ్డి మూల సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే చర్యలు

**ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కోరుట్ల కమిషనర్**

జగిత్యాల,మే9:నిషేధిత సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్ కవర్లు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు హెచ్చరించారు. పట్టణంలోని పలు కిరాణాషాపులు, ప్లాస్టిక్ దుకాణాలు, కూరగాయల షాపులు, టిఫిన్ సెంటర్లలో శనివారం మున్సిపల్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా వ్యాపారులు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్ కవర్లు, గ్లాసులను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులకు రూ. 10,200 జరిమానా విధించారు. ఈమేరకు వ్యాపారులకు బట్ట సంచులు, పేపర్ సందుల వినియోగంపై అవగాహన కల్పించారు.ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించేందుకు కఠిన నిబంధనలు అమలు చేస్తామన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ఎ÷-లాస్టిక్ నిర్మూలనకు ప్రజలు సహకరించాలన్నారు.

## వేగంగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి

**యాసంగి ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ సమీక్ష**

నల్లగొండ,మే9:ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శనివారం దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో యాసంగి ధాన్యం కొనుగోళ్లపై ఎమ్మెల్యే బాలు నాయక్‌తో కలిసి కలెక్టర్ డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవరకొండ నియోజకవర్గ పరిధిలో 15 రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 457 కొనుగోలు కేంద్రాల ద్వారా 3.67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. మొత్తం 6.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని ముందస్తు అంచనా వేసినట్లు చెప్పారు. మిగిలిన ధాన్యం కొనుగోళ్లు వచ్చే 15 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం అమ్మిన రైతులకు చెల్లింపులు సకాలంలో జరుగుతున్నాయని, ఇప్పటివరకు రూ.487 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. దేవరకొండ డివిజన్ పరిధిలోని 12 మిల్లులకు చెందిన మిల్లర్లు ధాన్యం సేకరణలో పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. వర్ష సూచనలు ఉన్న నేపథ్యంలో ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించాలన్నారు. అదనంగా 30 లారీలను పెంచామని, ప్రస్తుతం మొత్తం 100 లారీలతో 24 గంటల వ్యవధిలో ధాన్యం అన్‌లోడింగ్ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.

## కారులో గ్యాస్ నింపుతుండగా మంటలు

**పేలుడు ధాటికి రెండుకార్లు, టూవీలర్ దగ్ధం**

కామారెడ్డి,మే9: కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో ఓ కారులో గ్యాస్ నింపుతుండగా ఒక్కసారిగా ట్యాంకు పేలింది. ఈ ప్రమాదంలో కారు పక్కన పార్కింగ్ చేసి ఉన్న మరో రెండు కార్లు, ద్విచక్రవాహనం దగ్ధమయ్యాయి. పేలుడు ధాటికి భారీ శబ్దం రావడంతో స్థానికులు భయంతో పరుగులు తీశారు. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేశారు.



## ఏటీఎం పగులగొట్టే ప్రయత్నం.. ఇద్దరు అరెస్టు

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మే 9 :** దామరచర్లలో ఏటీఎంలో చోరీకి యత్నించిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేసినట్లు మిర్యాలగూడ రూరల్ సీఐ పీఎన్‌డీ ప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం రామాపురం గ్రామానికి చెందిన మోతుకూరి రమణ ప్రస్తుతం జడ్చర్లలోని స్నేహ ఫుడ్స్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తుండగా, ఏపీకి చెందిన మోహనకుమార్ రెడ్డి అక్కడే సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న వీరిద్దరూ వైటీపీఎస్‌లో ఉద్యోగాల కోసం దామరచర్లకు వచ్చి, ఏటీఎం చోరీ చేయాలని పథకం రచించినట్లు పోలీసులు తెలిపారు.ఈ క్రమంలో ఏప్రిల్ 23 రాత్రి 11.30 గంటల సమయంలో దామరచర్లలోని ఓ ఏటీఎంలోకి ప్రవేశించిన నిందితులు షట్టర్ మూసివేసి యంత్రాన్ని పగులగొట్టేందుకు ప్రయత్నించారు. అయితే సెక్యూరిటీ అలారం మోగడంతో అక్కడి నుంచి పరారయ్యారు. అనంతరం పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు జడ్చర్లలో సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.ఏటీఎంలోని సీసీ కెమెరా దృశ్యాలను వివిధ పోలీస్ స్టేషన్లకు పంపించగా, నిందితుల్లో రమణను వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి గుర్తించారు. శనివారం రామాపురానికి వచ్చి అద్దె ఇంటి సామాను తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారని సమాచారం అందడంతో వాడపల్లి పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.నిందితులిద్దరినీ అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా, జ్యుడీషియల్ కస్టడీకి తరలించాలని జేఎఫ్‌సీఎం ఆదేశించినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి ఇనుప రాడ్డు, స్మార్ట్ ఫోన్, నల్లటి కాలేజ్ బ్యాగ్ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.కేసును ఛేధించిన సీఐ ప్రసాద్, వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, ఏఎస్ఐ జోజి, కానిస్టేబుల్ సైదులు, హోంగార్డులు సంతోష్ రెడ్డి, యాదగిరిలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించినట్లు తెలిపారు.

## బోధన పట్టణ శివారలు ఈతవనాలు దగ్ధం

**దుండగులపై చర్యలకు గీతకార్మికుల వినతి**

బోధన్,మే9: బోధన్ పట్టణంలోని పసుపువాగు శివారులోని సర్వే నంబర్ 594 లోని సుమారు 50 నుంచి 60 ఈత చెట్లను శనివారం తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తులు కూల్చి, కాల్చి ధ్వంసం చేశారు. గీత కార్మిక సంఘానికి చెందిన తమ భూమిలో ఈత చెట్లను ధ్వంసం చేసి కాల్చి వేసినట్లు సమాచారమందుకున్న బోధన్ గీత కార్మిక సంఘం నాయకులు, గీత కార్మికులు ఈత వనాన్ని పరిశీలించి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వనంలో ఈత చెట్ల ద్వారా జీవనోపాధి పొందుతున్న సమయంలో ఈ సంఘటన జరగడం బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు పాల్పడిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు చేపట్టాలని కోరుతూ ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావుకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు గీత కార్మిక సంఘం నాయకులు, గీత కార్మికులు తెలిపారు. బోధన్ ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు కు ఫిర్యాదు చేసిన వారిలో పీ గంగాధర్ గౌడ్, బీ లింగాగౌడ్, కందుకాల శ్రీకాంత్ గౌడ్, వై జీవన్ గౌడ్, వై రమేష్ గౌడ్, ఏం రాజేందర్ గౌడ్ తో పాటు కల్లు గీత అసాబబిజీ సంఘం నాయకులు, కల్లుగీత కార్మికులు ఉన్నారు.

## వేముల సమక్షంలో బిఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నేతలు

నిజామాబాద్,మే9: మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని ఎర్గట్ల మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సున్నపు అంజయ్య, జిట్టావోయినా రాజు, నాయుడు పోశెట్టికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్నా వాటిని సక్రమంగా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకపోవడం, రైతుబంధు, బోనస్ వంటి హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించడం, పంట కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, అందుకే తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజా పూర్ణనందం, ఎర్గట్ల సర్పంచ్ ఉపేందర్, మాజీ జడ్పీటీసీ గుళ్ళే రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ మధు, పార్టీ అధ్యక్షులు దేవుని నర్సయ్య, సొసైటీ చైర్మన్ బర్మా నర్సయ్య, ప్రభాకర్,కుశ లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

## రేకొండలో ఉచిత కంటి వైద్యశిబిరం

కరీంనగర్,మే9:చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గంగిశెట్టి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో శ్రీనివాస విజన్ సెంటర్, మెడికవర్ హాస్పిటల్ కి చెందిన వైద్య సిబ్బంది 258 మందికి ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ, కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. 29 మందికి కంట్లో పొరలు ఉన్నట్టు గుర్తించి వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించడం జరుగుతుందని కంటి వైద్య నిపుణులు తిప్పారపు శ్రీనివాస్ తెలిపారు.

# నేడు ప్రధాని బహిరంగ సభ

**డ్రోన్లు, కెమెరాలు, బ్యాగులపై నిషేధం**

**2వేలమంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు**

**మల్కాజిగిరి డిసిపి సుమతి వెల్లడి**



హైదరాబాద్,మే9:హైదరాబాద్‌లో నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు నగర యంత్రాంగం అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసింది. ఈ సభకు సంబంధించి భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై మల్కాజిగిరి డిసిపి సుమతి కీలక వివరాలను వెల్లడించారు. సభను ప్రశాంతంగా నిర్వహించేందుకు సుమారు 2,000 మంది పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా సభా ప్రాంగణంలోకి డ్రోన్లు, కెమెరాలు, బ్యాగులను తీసుకురావడంపై నిషేధం విధించారు. బహిరంగ సభ దృష్ట్యా.. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 9 గంటల వరకూ పరేడ్ గ్రౌండ్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని సీపీ స్పష్టం చేశారు. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు పడకుండా ముందుగానే ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రోడ్లపై ఎక్కడైనా వాహనాలను పార్క్ చేస్తే.. వాటిని వెంటనే సీజ్ చేస్తామని హెచ్చరించారు. సభకు వచ్చే వారి కోసం ప్రత్యేకంగా 12 పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేశామని, వాహనదారులు పార్కింగ్ స్థలాలను సులభంగా గుర్తించేందుకు వీలుగా అక్కడ క్యూఆర్ (ఖీఖీ) కోడ్‌లను అందుబాటులో ఉంచినట్లు వివరించారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని వాహనదారులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు.

# ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణే సరిపోదు: రేవంత్ రెడ్డి

**ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని సవాళ్లు**

**పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు అభివృద్ధి చేయాలన్న సీఎం**

**నగరాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా అభివృద్ధిని మూడు విభాగాలుగా విభజించుకున్నట్లు వెల్లడి**

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళుతున్నామని అన్నారు. అండర్‌పాస్, సర్ఫేస్ ఎలివేటెడ్ అనే త్రీ లెవల్ విధానాన్ని తీసుకురావాలని అన్నారు. మల్టీ ట్రాన్స్ పోర్ట్ సిస్టంను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు మల్టీ లెవల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామని అన్నారు. ఔటర్ రింగు రోడ్డు క్యూర్ ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. ఓఆర్‌ఆర్ బయట, ఆర్‌ఆర్‌ఆర్ లోపల ఉన్న ప్యూర్ ఏరియాను తయారీ రంగంగా, ఆర్‌ఆర్‌ఆర్ బయట ఉన్న రేర్ ఏరియాను అగ్రికల్చర్ సెక్టారుగా గుర్తించామని తెలిపారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని అన్నారు.



# ఎల్లుండి ఢిల్లీకి సీఎం చంద్రబాబు..

- జలవివాదాలపై కేంద్ర మంత్రితో కీలక భేటీ
- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ప్రత్యేకంగా భేటీ
- గోదావరి జలాల సమీక్షకు ట్రైబ్యునల్ ఏర్పాటు చేయాలని వినతి
- సమ్మక్క సారలమ్మ, ఆల్మట్టి ఎత్తు పెంపును అడ్డుకోవాలని విజ్ఞప్తి
- సీఐఐ వార్షిక సమావేశంలో కూడా పాల్గొననున్న సీఎం



ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఎల్లుండి (ఈ నెల 11న) ఆయన ఢిల్లీ వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి సంబంధించిన కీలక జలవివాదాలపై కేంద్ర ప్రభుత్వంతో చర్చించనున్నారు. ముఖ్యంగా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. గోదావరి జలాల పంపిణీ అంశాన్ని పునఃసమీక్షించేందుకు ఒక ప్రత్యేక ట్రైబ్యునల్‌ను నియమించాలని చంద్రబాబు ఈ భేటీలో కేంద్ర మంత్రిని కోరనున్నారు. అదే సమయంలో గోదావరి నదిపై తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న సమ్మక్క సారలమ్మ బ్యారేజీ నిర్మాణాన్ని అడ్డుకోవాలని ఆయన విజ్ఞప్తి చేయనున్నారు. మరోవైపు కృష్ణా నదిపై కర్ణాటక నిర్మించిన ఆల్మటి డ్యాం ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు పెంచేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను నిలువరించాలని కూడా కేంద్ర మంత్రిని చంద్రబాబు అభ్యర్థించనున్నారు. వీటితో పాటు ఢిల్లీలో జరిగే భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) వార్షిక సమావేశంలో పాల్గొని ఆయన ప్రసంగిస్తారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది.

# పవన్ తో సినిమా తీయాలనేది నా కోరిక: బాలినేని

**పవన్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఆయనతో భారీ చిత్రాన్ని నిర్మిస్తానన్న బాలినేని**

**తప్పిదాలను ప్రశ్నించినందుకు వైసీపీలో ఇబ్బందులు ఎదుర్కొన్నానని వెల్లడి**

**తనకు పదవుల మీద ఆశ లేదని పవన్‌కు చెప్పానన్న బాలినేని**



జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో ఒక సినిమా నిర్మించాలనేది తన చిరకాల కోరిక అని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. పవన్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే, ఆయన హీరోగా ఒక భారీ చిత్రాన్ని నిర్మించడానికి తాను సిద్ధంగా ఉన్నానని తన మనసులోని మాటను బయటపెట్టారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను ప్రశ్నించినందుకే తాను ఆ పార్టీలో ఇబ్బందులు ఎదుర్కొన్నానని బాలినేని సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో ఉంటూనే తప్పులను ఎత్తిచూపడం వల్ల తన మంత్రి పదవిని కూడా కోల్పోవాల్సి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే గొంతుకకు జనసేన సరైన వేదిక అని భావించే తాను ఆ పార్టీలో చేరానని స్పష్టం చేశారు.జనసేనలో చేరే ముందే పవన్ కల్యాణ్‌కు తన ఉద్దేశాన్ని స్పష్టంగా చెప్పానని ఆయన తెలిపారు. తనకు ఎలాంటి పదవుల మీద ఆశ లేదని, కేవలం పార్టీ బలోపేతం కోసం ఒక సామాన్య కార్యకర్తలా పనిచేస్తానని పవన్‌కు హామీ ఇచ్చానని చెప్పారు.

# తెలంగాణ రవాణా శాఖ కీలక నిర్ణయం.. 17 లైసెన్స్ సేవలు ఇక ఆన్‌లైన్‌లోనే!

**ఆర్టీవో కార్యాలయాలకు వెళ్లకుండానే లైసెన్స్ సేవలు**

**ఆధార్‌తో ఇంటి నుంచే లైసెన్స్ పనులు పూర్తి చేసుకునే అవకాశం**

**లైసెన్స్ రెన్యూవల్, డూప్లికేట్ వంటి కీలక సేవలు ఆన్‌లైన్‌లోనే**

**త్వరలో 'నెక్స్ట్‌జెన్ ఎం-పరివాహన్' యాప్‌లోనూ ఈ సేవలు**



తెలంగాణలోని వాహనదారులకు రాష్ట్ర రవాణా శాఖ భారీ ఊరట కల్పించింది. డ్రైవింగ్ లైసెన్స్‌కు సంబంధించిన 17 రకాల సేవలను పూర్తిగా ఆన్‌లైన్‌లోకి తీసుకొస్తూ 'ఫేస్‌లెస్' విధానాన్ని ప్రారంభించింది. ఇకపై చిన్న చిన్న పనుల కోసం ఆర్టీవో కార్యాలయాల చుట్టూ గంటల తరబడి తిరగాల్సిన అవసరం లేదని, ఆధార్ ధ్రువీకరణ ద్వారా ఇంటి నుంచే ఈ సేవలను పొందవచ్చని రవాణా శాఖ కమిషనర్ డాక్టర్ కె. ఇలంబర్తి తాజాగా ఒక ప్రకటనలో తెలిపారు. పారదర్శకతను పెంచడం, సేవలను వేగవంతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కొత్త విధానం ద్వారా లెర్నర్ లైసెన్స్‌లో పేరు, చిరునామా, ఫొటో, సంతకం మార్పులు, డూప్లికేట్ లెర్నర్ లైసెన్స్ జారీ వంటివి సులభంగా చేసుకోవచ్చు. అలాగే, అత్యంత కీలకమైన డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్, డూప్లికేట్ లైసెన్స్, లైసెన్స్ రీప్లేస్‌మెంట్, పుట్టిన తేదీ మార్పు, బయోమెట్రిక్ వివరాల సవరణ వంటి సేవలను కూడా ఫేస్‌లెస్ పద్ధతిలో అందిస్తున్నారు. ఈ సేవలను పొందడానికి పౌరులు అధికారిక 'సారథి' వెబ్‌సైట్‌ను ఉపయోగించుకోవచ్చు. వీటితో పాటు ప్రమాదకర వ్యర్థాల రవాణాకు అవసరమైన హజార్డస్ లైసెన్స్ ఎండార్స్‌మెంట్, డూప్లికేట్ పబ్లిక్ సర్వీస్ వెహికల్ (పీఎస్‌వీ) బ్యాడ్జ్ జారీ, లైసెన్స్ నుంచి ఏదైనా వాహన విభాగాన్ని తొలగించడం వంటి సేవలు కూడా ఆన్‌లైన్‌లోనే అందుబాటులో ఉంటాయి. రాష్ట్రంలో డిజిటల్ పాలనను పటిష్ఠం చేయడంలో భాగంగా, మధ్యవర్తుల ప్రమేయాన్ని పూర్తిగా నిర్మూలించి, పౌరులకు పారదర్శకమైన సేవలు అందించడమే ఈ ఫేస్‌లెస్ విధానం యొక్క ప్రధాన లక్ష్యమని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం వెబ్‌సైట్ ద్వారా అందుబాటులో ఉన్న ఈ సేవలను త్వరలోనే 'నెక్స్ట్‌జెన్ ఎం-పరివాహన్' మొబైల్ యాప్‌లోనూ తీసుకురానున్నట్లు కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. దీనివల్ల స్మార్ట్‌ఫోన్ ద్వారా ఎక్కడి నుంచైనా సులభంగా పనులు పూర్తి చేసుకోవచ్చు. కార్యాలయాలపై పని భారాన్ని తగ్గించడంతో పాటు, ప్రజలకు సమయం, శ్రమ ఆదా కావాలనే ఉద్దేశంతో ఈ విప్లవాత్మక మార్పులు చేసినట్లు రవాణా శాఖ పేర్కొంది. వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది.

# ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేస్తున్నప్పుడు, బీసీలను ఎందుకు విస్మరిస్తున్నారు?: వీహెచ్

**బీసీ కులగణన కోసం నిరాహారదీక్షకు కూర్చున్న వీహెచ్**

**జనగణలో బీసీల కోసం ఒక కాలమ్ చేర్చాలని డిమాండ్**

**మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీలకు సబ్ కోటా కేటాయించకపోవడాన్ని తప్పుబట్టిన వీహెచ్**

తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు బీసీ కులగణన డిమాండ్‌తో చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ రేపటి తెలంగాణ పర్యటనను లక్ష్యంగా చేసుకుని వీహెచ్ ఈ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో బీసీల కోసం ప్రత్యేకంగా ఒక కాలమ్‌ను చేర్చాలని, వారి జనాభా ప్రాతిపదికన న్యాయం చేయాలని వీహెచ్ డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేస్తున్నప్పుడు, బీసీలను ఎందుకు విస్మరిస్తున్నారని ఆయన కేంద్రాన్ని ప్రశ్నించారు. బీసీలకు కూడా ఉద్యోగ, విద్యా రంగాల్లో సరైన వాటా దక్కాలని స్పష్టం చేశారు. బీసీల కులగణనపై స్పష్టమైన నిర్ణయం తీసుకున్న తర్వాతే ప్రధాని మోదీ తెలంగాణలో అడుగుపెట్టాలని ఆయన అల్టిమేటం ఇచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీలకు సబ్-కోటా కేటాయించకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. తెలంగాణకు చెందిన బీజేపీ ఎంపీలు ఈ విషయంపై కేంద్రంపై ఒత్తిడి తేవాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా పర్యటించి బీజేపీ తీరును ఎండగడతానని ఆయన హెచ్చరించారు.

# నిన్న రాత్రి మూసీలో పడిపోయిన మహిళను కాపాడిన హైడ్రా సిబ్బంది

**గోల్నాక, భాగ్యనగర్ ప్రాంతంలో మూసీలో పడిన మహిళ**

**ఈరోజు ఉదయం 10 గంటల తర్వాత మహిళను గుర్తించిన స్థానికులు**

**సమాచారం అందగానే 16 నిమిషాల్లో రంగంలోకి దిగిన హైడ్రా**




హైదరాబాద్‌లోని అంబర్‌పేట, గోల్నాక సమీపంలో మూసీలో పడిన ఓ మహిళను హైడ్రా కాపాడింది. మహిళను తమ సిబ్బంది కాపాడినట్లు హైడ్రా 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేసింది. ఈరోజు ఉదయం 10.51 గంటలకు హైడ్రా కంట్రోల్ రూమ్‌కు ఫోన్ వచ్చిందని, పదహారు నిమిషాల్లోనే అంటే, 11:07 గంటలకు హైడ్రా బృందాలు అక్కడకు చేరుకున్నట్లు తెలిపింది. అంబర్‌పేట్ సమీపంలోని గోల్నాక, భాగ్యనగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఇందిర (49) శుక్రవారం రాత్రి మూసీలో పడిపోయింది. ఆ సమీపంలో ఒడ్డుకు చేరే అవకాశంలేని చోట, చెట్లు అడ్డం ఉన్నచోట మూసీలోకి ఆమె జారి పడింది. రాత్రంతా ఆమె మూసీలోనే భయం భయంగా గడిపింది. కేకలు వేసినా ఎవరికీ వినపడలేదు. శనివారం ఉదయం 10 గంటల తర్వాత స్థానికులు గుర్తించారు. బయటకు తీయడానికి అవకాశం లేకపోవడంతో హైడ్రా కంట్రోల్ రూమ్ 90001 13667 నెంబర్‌కు ఫోన్ చేసి స్థానికులు సమాచారం ఇచ్చారు. స్వామి (డీఆర్‌ఎఫ్ రెస్క్యూ ఇన్‌ఛార్జ్) టీమ్ 16 అంబర్‌పేట్‌తో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. హైడ్రా సహాయక చర్యలు జరుగుతుండగానే ఫైర్ సిబ్బంది కూడా అక్కడకు చేరుకున్నారు. పెద్ద నిచ్చెన సహాయంతో డీఆర్‌ఎఫ్ బృందం సభ్యులు కిందకు దిగి మూసీలో ప్రాణభయంతో కొట్టుమిట్టాడుతున్న మహిళను కాపాడారు. అనంతరం ఆమెను కుటుంబ సభ్యులు, స్థానిక పోలీసులకు అప్పగించారు. పొరపాటున జారి పడిపోయినట్టు ఆమె చెప్పారు. తనకు భర్త లేడని, ఇద్దరు పిల్లలతో సమీపంలోనే ఉంటున్నట్లు ఆమె చెప్పారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళను హైడ్రా సిబ్బంది రక్షించిన తీరును స్థానికులు అభినందించారు.

# సువేందు అధికారికి శుభాభినందనలు: ఏపీ సీఎం చంద్రబాబు

**పశ్చిమ బెంగాల్ నూతన ముఖ్యమంత్రిగా సువేందు అధికారి**

**సువేందు అధికారికి శుభాకాంక్షలు తెలిపిన ఏపీ సీఎం చంద్రబాబు**


**కొత్త మంత్రులకు కూడా చంద్రబాబు అభినందనలు**

**ప్రధాని మోదీ వికసిత్ భారత్ స్ఫూర్తితో పనిచేయాలని ఆకాంక్ష**



పశ్చిమ బెంగాల్ నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు అధికారికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలకు సేవ చేసేందుకు పదవీ బాధ్యతలు స్వీకరించిన సువేందు అధికారి మంత్రి మండలి సభ్యులకు కూడా చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వం, ఆయన కన్న వికసిత్ భారత్ స్వప్నం స్ఫూర్తిగా కొత్త ప్రభుత్వం పనిచేయాలని చంద్రబాబు ఆకాంక్షించారు. ప్రజల ఆశీస్సులు, విశ్వాసంతో అధికారం చేపట్టిన సువేందు అధికారి ప్రభుత్వం విజయవంతంగా పదవీకాలం పూర్తి చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు తన శుభాకాంక్షలను తెలియజేస్తున్నానని చంద్రబాబు వివరించారు. ఇవాళ కోల్ కతాలో జరిగిన సువేందు అధికారి ప్రమాణ స్వీకారోత్సవానికి సీఎం చంద్రబాబు కూడా హాజరయ్యారు. తాజాగా, సోషల్ మీడియాలోనూ

# రియల్‌ఎస్టేట్‌లోకి వెల్లువెత్తిన పెట్టుబడులు



**దేశీ రియల్ ఎస్టేట్ రంగంలోకి గత రెండేళ్లుగా భారీ స్థాయిలో పెట్టుబడులు వెల్లువెత్తాయి. 2024 నుండి 2026 తొలి త్రైమాసికం వరకు 30.7 బిలియన్ డాలర్లు వచ్చాయి. డిమాండ్ పటిష్టంగా ఉన్న నేపథ్యంలో మరి కొన్నేళ్ల పాటు ఇదే తీరు కొనసాగొచ్చనే అంచనాలు నెలకొన్నాయి.**

రియల్టీ సేవల సంస్థ సీబీఆర్ఈ, పరిశ్రమల సమాఖ్య సీఐఐ రూపొందించిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం రాబోయే రోజుల్లో భారత రీట్ (రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్) మార్కెట్ మరింత విస్తరించనుంది. పెద్ద ఎత్తున రీట్స్ లిస్టింగ్‌కి రానుండటంతో డెవలపర్స్‌కి నిధుల లభ్యత పెరగనుంది. పరిశ్రమ రుణ రూపంలో సమకూర్చుకున్న నిధుల పరిమాణం 2024--2026 తొలి త్రైమాసికం మధ్య కాలంలో 146 బిలియన్ డాలర్ల స్థాయిని దాటింది. ట్రస్టీ షిప్స్, బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు, ఇతరత్రా సంస్థలు ఈ నిధులను సమకూర్చాయి.

**రిపోర్ట్‌లో మరిన్ని విశేషాలు..**

మొత్తం రుణాల్లో మూడు ప్రధాన నగరాలైన ముంబై, ఢిల్లీ--ఎన్‌సీఆర్, బెంగళూరు వాటా 60 శాతం పైగా ఉంది. ప్రథమ శ్రేణిలోకి రాని నిర్దిష్ట నగరాల వాటా 8 శాతంగా ఉంది. మెట్రోల పరిధి దాటి ఇతర ప్రాంతాలపైనా ఇన్వెస్టర్ల ఆసక్తి పెరుగుతోందనడానికి ఇది నిదర్శనం. కమర్షియల్ రియల్ ఎస్టేట్‌కి బ్యాంకు రుణాలు 2025 మార్చి నుంచి 2026 ఫిబ్రవరి మధ్యకాలంలో వార్షిక ప్రాతిపదికన 16 శాతం పెరిగాయి. ఎన్‌బీఎఫ్‌సీలు ఇచ్చిన రుణాలు 2025 సెప్టెంబర్ నాటికి అయిదేళ్ల గరిష్ట స్థాయి అయిన రూ. 1 లక్ష కోట్ల మార్కును దాటాయి. రియల్ ఎస్టేట్ వ్యవస్థకు రీట్స్ కీలకంగా మారుతున్నాయి. దేశీయంగా పెట్టుబడులు స్థిరంగా వస్తుండటం, భౌగోళికరాజకీయ అనిశ్?చతుల నడుమ గ్లోబల్ ఇన్వెస్టర్లు కూడా కొంత మేర ఇన్వెస్ట్ చేస్తుండటంలాంటి అంశాలు పెట్టుబడుల రాకకు దోహదపడనున్నాయి. ఆఫీస్, లాజిస్టిక్స్, డేటా సెంటర్స్ మొదలైన వాటిల్లో దీర్ఘకాలికంగా పెట్టుబడుల వృద్ధికి అవకాశాలు ఉన్నాయి. ధరల పెరుగుదల, అంతర్జాతీయంగా అనిశ్?చతిలాంటి సవాళ్లు ఉన్నప్పటికీ పరిశ్రమ నిర్మాణాత్మకంగా పరివర్తన చెందుతుండటం, పారదర్శకత మెరుగుపడుతుండటం, వివిధ వనరుల ద్వారా నిధులు లభిస్తుండటంలాంటి అంశాల వల్ల పెట్టుబడులకు రియల్టీ రంగం ఆకర్షణీయమైన గమ్యస్థానంగా కొనసాగనుంది.


క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

బిజినెస్

ఆదివారం
10-5-2026




# ఫోన్ ధరలకు కళ్లెం.. క్వాల్‌కామ్ నయా చిప్‌సెట్లు

న్యూఢిల్లీ: టెక్నాలజీ దిగ్గజం క్వాల్‌కామ్.. మధ్య శ్రేణి ప్రీమియం, దిగువ శ్రేణిలో మొబైల్ ఫోన్ల కోసం కొత్త తరం చిప్‌సెట్లను తీసుకొచ్చింది. పెరుగుతున్న ఫోన్ల ధరలపై ఆందోళనల నేపథ్యంలో ఈ నయా చిప్‌లు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. కాగా, స్నాప్‌డ్రాగన్ 6 జెన్ 5, స్నాప్‌డ్రాగన్ 4 జెన్ 5 చిప్‌సెట్లు.. బ్యాటరీ లైఫ్‌ను పెంచుతాయని, మొబైల్ పనితీరును మెరుగుపరుస్తాయని, అడ్వాన్స్ కనెక్టివిటీకి మద్దతిస్తాయని క్వాల్‌కామ్ టెక్నాలజీస్ సీనియర్ ఉపాధ్యక్షుడు క్రిస్ పాట్రిక్ తెలిపారు. 'చిప్‌ల సరఫరా పరిమితమైంది. డివైజ్‌ల విలువ పెరిగిపోతున్నది. ఈ తరుణంలో యూజర్ల అవసరాలకు తగ్గట్టుగా అందుబాటు ధరల్లో ఏఐ వినియోగానికి సరిపడే చిప్‌సెట్లను మొబైల్ తయారీ కంపెనీల కోసం ఆవిష్కరించాం' అని ఈ సందర్భంగా తెలిపారు. కెమెరా, గేమింగ్ ఎక్స్‌పీరియన్స్ మొదలగునవి బాగుంటాయన్నారు. మొత్తానికి చైనా స్మార్ట్‌ఫోన్ల తయారీదారులు ఒప్పో, రియల్‌మీ, షియామీ తదితర సంస్థలతో క్వాల్‌కామ్ ఒప్పందాలు కుదుర్చుకున్న నేపథ్యంలో ఈ ఆధునిక చిప్‌లతో కొత్త మోడళ్ల రేట్లు తగ్గొచ్చు అంటున్నారు.

# ఫోర్స్ సరికొత్త 'ట్రావెలర్ ఎన్' సిరీస్

భారతీయ అతిపెద్ద వ్యాన్ తయారీ సంస్థ ఫోర్స్ మోటార్స్, తన ఐకానిక్ ట్రావెలర్




ప్లాట్‌ఫారమ్‌ను మరింత మెరుగుపరుస్తూ కొత్త 'ఫోర్స్ ట్రావెలర్ ఎన్' సిరీస్‌ని ఆవిష్కరించింది. అంబులెన్స్‌లు, స్కూల్ బస్సులు, డెలివరీ వాహనాల కోసం రూపొందించిన ఈ కొత్త శ్రేణితో 'షేర్డ్ ప్యాసింజర్' మొబిలిటీ విభాగంలో తన ఆధిపత్యాన్ని మరింత బలోపేతం చేయాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. కొత్త 'ట్రావెలర్ ఎన్'లో డిజిటల్ క్లస్టర్, 9--అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, మెరుగైన ఎన్‌వీహెచ్ (నాయిస్, వైబ్రేషన్, హార్‌ఈ?షనెస్) టెక్నాలజీ, అధునాతన హెచ్‌వీఏసీ సిస్టమ్, ఎర్గోనామిక్ సీట్లు వంటి ఫీచర్లను అందుబాటులోకి తెచి?చంది. అలాగే రోబోటిక్ మాన్యుఫ్యాక్చరింగ్, ఆటోమేటెడ్ డోర్ హెమ్మింగ్ టెక్నాలజీ ద్వారా బిల్డ్ క్వాలిటీ, స్ట్రక్చరల్ ఇంటిగ్రిటీని పెంచింది.ఈ వాహనాల్లో బీఎస్--4 స్టేజ్2 ఉద్గార ప్రమాణాలకు అనుగుణమైన ఎఫ్ఎం 2.6 సీఆర్ ఇంజిన్‌ను అమర్చారు. వాహన యజమానుల కోసం 'ఫోర్స్ కేర్' కింద పొడిగించిన వారంటీ, 'ఐ--పల్స్' ద్వారా రియల్--టైమ్ వెహికల్ ట్రాకింగ్ వంటి సేవలను సంస్థ అందిస్తోంది. ఈ నెల(మే) రెండోవారం నుంచి బుకింగ్‌లు ప్రారంభం కానున్నాయి.

# టాటా కర్వ్ ఈవీ కొత్త మోడల్ లాంచ్



టాటా మోటార్స్ తన ఎలక్ట్రిక్ వాహనాల పోర్ట్‌ఫోలియోను మరింత బలోపేతం చేస్తూ, తన కర్వ్ ఈవీలో సరికొత్తగా 'సిరీస్ ఎక్స్' శ్రేణిని మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ మోడల్ ప్రారంభ ధరను రూ.16.99 లక్షలుగా (ఎక్స్ షోరూమ్ వద్ద) కంపెనీ నిర్ణయించింది. ఈ సిరీస్‌లో అకంప్లిష్డ్ ఎక్స్ 55, ఎంపవర్డ్ ఎక్స్ 55 అనే రెండు వేరియంట్లను పరిచయం చేసింది. వీటిలోని 55 కిలోవాట్ సామర్థ్యం కలిగిన బ్యాటరీ ఏకంగా 502 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. రియల్ వరల్డ్ కండిషన్స్ లో ఈ బ్యాటరీ సుమారు 400 కిలోమీటర్ల వరకు రేంజ్ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. లెవెల్-2 ఏడీఏఎస్, 360-డిగ్రీ కెమెరా, పానోరామిక్ సన్‌రూఫ్, హర్మాన్ సినిమాటిక్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ వంటి ప్రీమియం ఫీచర్లు ఇందులో ఉన్నాయి. వినియోగదారుల నమ్మకాన్ని పెంచేందుకు బ్యాటరీపై 15 ఏళ్ల (లైఫ్--టైమ్) హెచ్‌వీ బ్యాటరీ వారంటీని టాటా మోటార్స్ అందిస్తోంది. మిడ్-ఎస్‌యూవీ విభాగంలో ఎలక్ట్రిక్ మొబిలిటీని మరింత చేరువ చేయడమే లక్ష్యంగా 'సిరీస్ ఎక్స్' శ్రేణి విడుదల చేసినట్లు టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ సీఈఓ వివేక్ శ్రీవత్స తెలిపారు. ఈ కారు ఐదు ఆకర్షణీయమైన రంగులతో పాటు ఐకానిక్ 'డార్క్' ఎడిషన్‌లోనూ లభించనుంది.

# వెండి వెలుగులు

న్యూఢిల్లీ, : బంగారం, వెండి ధరలు మరింత పెరిగాయి. క్రూడాయిల్, డాలర్ తగ్గుముఖం పట్టడంతో మదుపర్లు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలకు మళ్లించడంతో వరుసగా రెండోరోజూ గురువారం వీటి ధరలు అధికమయ్యాయి. న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం బంగారం ధర రూ.600 అందుకొని రూ. 1.56 లక్షలకు చేరుకున్నది. పసిడితోపాటు వెండి పరుగులు పెట్టింది. కిలో వెండి ఏకంగా రూ.7 వేలు అధికమై రూ.2,61,500 పలికింది. పారిశ్రామిక వర్గాల నుంచి వెండికి డిమాండ్ అధికం కావడంతో వరుసగా నాలుగో రోజూ కూడా ఎగబాకిందని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. వరుసగా రెండు రోజుల్లో బంగారం రూ.3,500 ఎగబాకగా, వెండి రూ.10 వేలు పుంజుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 4,734.28 డాలర్లకు చేరుకోగా, వెండి ఐదు శాతం బలపడి 81.35 డాలర్లకు ఎగబాకింది.

## టెలికాం ఫిర్యాదుల పరిష్కారానికి కొత్త నిబంధనలు

**4వ సవరణ, నియమ నిబంధనల ముసాయిదా విడుదల చేసిన ట్రాయ్**

**గతంలో ఐవీఆర్ కాల్స్ ద్వారా ఫిర్యాదులు, పరిష్కారంకు జాప్యం**

**చాట్‌బాట్‌లు, యాప్‌ల ద్వారా ఇక వేగవంతమైన పరిష్కారం**

న్యూఢిల్లీ: ఫోన్ కాల్స్ డ్రాప్ అవుతున్నాయా? డేటా స్పీడ్ రావడం లేదా? బిల్లుల్లో తప్పులున్నాయా? ఇకపై ఇలాంటి టెలికాం ఫిర్యాదుల పరిష్కారం కోసం గంటల తరబడి కస్టమర్ కేర్ ప్రతినిధి కోసం వేచి చూడాల్సిన అవసరం లేదు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ప్రతిపాదించిన 'టెలికాం వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార (నాల్గవ సవరణ) నిబంధనలు--2026' వినియోగదారుడికి మరింత ఉపశమనం ఇవ్వనున్నాయి. ఇందుకు సంబంధించిన నిబంధనలను విడుదల చేసినట్లు గురువారం కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ ప్రకటనలో తెలిపింది. నెట్‌వర్క్ సమస్యలు, డేటా సమస్యల పరిష్కారం కోసం గతంలో ఫిర్యాదు చేయాలంటే కేవలం కాల్ సెంటర్‌కు ఫోన్ చేయడం లేదా ఎస్ఎంఎస్ పంపడం మాత్రమే ప్రధాన మార్గాలుగా ఉండేవి. ఫిర్యాదు చేసిన తర్వాత దాని పరిస్థితి ఏమిటో తెలుసుకోవడానికి కస్టమర్ కేర్‌కు మళ్లీ మళ్లీ ఫోన్ చేయాల్సిన అవసరం ఉండేది. ఓ పక్క పరిష్కారం కాకపోవడం, మరోపక్క ఫిర్యాదు నమోదు అయ్యిందో లేదో తెలుసుకునేందుకే గంటల కొద్దీ ఐవీఆర్ కాల్‌లో వెయిట్ చేయాల్సి వచ్చేది. చేసిన ఫిర్యాదు ఎన్ని రోజులకు పరిష్కారం అవుతుందో తెలియని పరిస్థితులు ఉండేవి.

**కొత్త నిబంధనలు ఇలా**

కొత్త నిబంధనల ప్రకారం.. ప్రతి టెలికాం కంపెనీ తప్పనిసరిగా తమ మొబైల్ యాప్, అధికారిక వెబ్‌సైట్, ఏఐ ఆధారిత చాట్‌బాట్‌ల ద్వారా ఫిర్యాదులను స్వీకరించాలి. వినియోగదారుడు ఏ మాధ్యమం ద్వారా ఫిర్యాదు చేసినా, దానికి ఒకే విధమైన 'యూనిక్ ఫిర్యాదు నెంబర్‌ను కేటాయించాలి. రియల్ టైమ్ ట్రాకింగ్ ద్వారా మనం చేసిన ఫిర్యాదు ఏ దశలో ఉందో తెలుసుకోవచ్చు.

# అమ్మకాల్లో రికార్డ్..

## ఒక్క నెలలో 26 లక్షల వాహనాలు!




భారత ఆటోమొబైల్ రంగం 2026-27 ఆర్థిక సంవత్సరాన్ని ఘనంగా ప్రారంభించింది. దేశీయంగా వాహన రిటైల్ విక్రయాలు ఈ ఏప్రిల్‌లో ఆల్‌టైమ్ రికార్డును సృష్టించాయి. గత నెలలో మొత్తం 26,11,317 వాహనాలు అమ్ముడయ్యాయి. గత ఏడాది (2025) ఇదే నెలలో నమోదైన 23,12,221 యూనిట్లతో పోలిస్తే ఇది 12.94 శాతం వృద్ధి అని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ (ఫాడా) మంగళవారం వెల్లడించింది. జీఎస్టీ 2.0 అమలు, ఆర్‌బీఐ వడ్డీ రేట్ల తగ్గింపు, రబీ పంటల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పెరిగిన నగదు లభ్యత, వివాహాల సీజన్ వంటి అంశాలు ఈ వృద్ధికి ప్రధాన కారణాలని ఫాడా వివరించింది.భారత ఆటో రిటైల్ రంగం 2026--27 ఆర్థిక సంవత్సరాన్ని బలంగా ప్రారంభించిందని ఫాడా ఉపాధ్యక్షుడు సాయి గిరిధర్ తెలిపారు. 2026 ఏప్రిల్‌లో మునుపెన్నడూ లేని విధంగా 26,11,317 యూనిట్ల విక్రయాలతో దాదాపు 13 శాతం వృద్ధిని నమోదు చేయడం విశేషమన్నారు. ఈ గణాంకాలు కేవలం సంఖ్యలు మాత్రమే కావని, భారత వినియోగ మార్కెట్‌లో వస్తున్న కీలక మార్పులకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "గత కొన్నాళ్లుగా మెట్రో నగరాలకే పరిమితమైన వాహనాల జోరు ఇప్పుడు పల్లెలకు పాకింది. పట్టణ ప్రాంతాల్లో 7.11 శాతం వృద్ధి నమోదైతే, గ్రామీణ ప్రాంతాల్లో ఏకంగా 20.40 శాతం వృద్ధి కనిపించడం విశేషం. ఎస్‌యూవీల హవా కొనసాగుతున్నప్పటికీ, చిన్న కార్ల విభాగంలో మళ్లీ కొనుగోళ్లు పెరగడంతో 'వ్యక్తిగత మొబిలిటీ' విభాగం పుంజుకుంది. వినియోగదారులు కేవలం పెట్రోల్, డీజిల్‌పైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ ఇంధనాల వైపు మొగ్గు చూపుతున్నారు. విక్రయాల్లో సీఎన్‌జీ (సీఎన్‌జీ) వాటా 22.62% ఉండగా, ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వాటా 5.77 శాతానికి మెరుగుపడటం సానుకూల పరిణామం" అని వెల్లడించారు. రాబోయే మూడు నెలల్లో వాహన విక్రయాల వృద్ధిపై సగానికి పైగా (50.90 శాతం) డీలర్లు ధీమాతో ఉన్నారని ఫాడా తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన నగదు లభ్యత, ఖరీఫ్ సీజన్ సానుకూలతలు ద్విచక్ర వాహన విభాగానికి ఊతమిస్తాయని అంచనా వేసింది. మే నెలలో వివాహాల సీజన్ కారణంగా ప్యాసింజర్ వాహనాల బుకింగ్‌లు బలంగా ఉంటాయని, జూన్--జూలై నెలల్లో విక్రయాలు సాధారణ స్థితికి చేరుకోవచ్చని పేర్కొంది. అయితే, తీవ్రమైన వడగాల్పులు, పశ్?చమ ఆసియా ఉద్రిక్తతల వల్ల పెరిగే ఇంధన ధరలు మరియు వాణిజ్య వాహనాల విభాగంలో నగదు లభ్యత (లిక్విడిటీ) వంటి సవాళ్లను నిశితంగా గమనించాల్సి ఉంటుందని ఫాడా స్పష్టం చేసింది.

# కేంద్ర ప్రభుత్వ పథకం కింద ఎస్‌బీఐ రుణాలు

ముంబై: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'అత్యవసర రుణ హామీ పథకం (ECLGS) 5.0' కింద ఎస్‌బీఐ కస్టమర్లకు పెద్ద మొత్తంలో రుణ సాయం లభించనుంది. ఈ పథకం కింద తమ కస్టమర్లకు రూ.70,000 నుంచి రూ.80,000 కోట్ల వరకు రుణాలు అందుబాటులో ఉంటాయని ఎస్‌బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి ప్రకటించారు. విడుదలైన మార్గదర్శకాలు ప్రకారం.. తమ కస్టమర్లలో ఎవరికి ఈ పథకం కింద రుణ అర్హత ఉందో తెలిసిందన్నారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులతో నౌకా రవాణాకు ఆటంకాలు ఏర్పడి, సమస్యలను ఎదుర్కొంటున్న పరిశ్రమలకు మూలధన నిధుల మద్దతుకు గాను కేంద్ర ప్రభుత్వం రూ.2.55 లక్షల కోట్లతో ఈసీఎల్‌జీఎస్ 5.0 పథకాన్ని మంగళవారం ప్రకటించడం తెలిసిందే. ఈ పథకం కింద ఎయిర్‌లైన్స్‌కు రూ.5,000 కోట్లను పక్కన పెట్టగా, మిగిలిన రూ.2.50 లక్షల కోట్లను ఎంఎస్ఎంఈలతోపాటు, సమస్యలను ఎదుర్కొంటున్న ఇతర వ్యాపార సంస్థల రుణాల కోసం కేటాయించారు. పశ్చిమాసియా ఘర్షణల ప్రభావం చాలా రంగాలపై విస్తృతంగా ఉన్నట్టు శెట్టి చెప్పారు. ఈసీఎల్‌జీఎస్ పథకాన్ని సకాలంలో తీసుకొచ్చిన చురుకైన చర్యగా పేర్కొన్నారు. అయితే, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ రుణం తీసుకుంటారని చెప్పలేమన్నారు. ఈ పథకానికి అమలుకు సంబంధించి నిర్వహణ అంశాలను బ్యాంక్‌లు వచ్చే 8--10 రోజుల్లో పరిష్కరించుకుంటాయని తెలిపారు. బ్యాంకింగ్ అంతటా




మొత్తం మీద 1.1 కోట్ల మంది లబ్ధిదారులు ఈ పథకం కింద ప్రయోజనం పొందుతారని చెప్పారు. సాధారణంగా ఎంఎస్ఎంఈలకు వర్తించే దానికంటే తక్కువ వడ్డీ రేటు ఈ పథకం కింద ఉంటుందన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

# సినిమా



ఆదివారం
10-5-2026

## స్కూల్ టీచర్‌పై నాకు క్రష్ ఉండేది : మీనాక్షి చౌదరి

నటి మీనాక్షి చౌదరి ఈ మధ్య వరుసగా హిట్లు అందుకుంటుంది. గతేడాది విజయ్ గోట్, లక్కీ భాస్కర్‌తో హిట్లు అందుకున్న ఈ భామ తాజాగా సంక్రాంతికి వస్తున్నాం అనే సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన ఈ సినిమాను అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఈ సందర్భంగా మూవీ సక్సెస్‌కి సంబంధించి ఇంటర్వ్యూ నిర్వహించింది చిత్రయూనిట్. అయితే ఈ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి మాట్లాడుతూ.. తనకు స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని చెప్పుకోచ్చింది. మనందరికీ స్కూల్ లేదా కాలేజీ టైంలో క్రష్ ఉంటుందని.. ఇది అబ్బాయిలకే కాదు అమ్మాయిలకు కూడా ఇలా ఉంటుంది. నాకు కూడా నా స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని అతడంటే చాలా ఇష్టమని మీనాక్షి తెలిపింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.



## అసలు మీ ప్రాబ్లం ఏంటి.. విలేకరిపై ఫైర్ అయిన పూజా హెగ్డే!



విలేకరిపై హీరోయిన్ పూజా హెగ్డే ఫైర్ అయింది. అసలు నీ ప్రాబ్లం ఏంటి బాస్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. కూల్‌గా ఉండే పూజా ఇంతలా ఫైర్ అవ్వడానికి గల కారణం..విలేకరి ఓ ప్రశ్నను పదే పదే అడగడమే. ఎన్నిసార్లు సమాధానం చెప్పినా.. మళ్లీ అదే ప్రశ్న అడగడంతో పూజా ఫైర్ అయింది. ఇంతకీ విలేకరి అడిగిన ప్రశ్న ఏంటి?

అదృష్టం అనుకుంటే అనుకోండి

వరుస అపజయాలతో సతమతమవుతున్న పూజా హెగే )కి 'దేవా' (%ణవఝు%)మూవీ మంచి ఉపశమనం ఇచ్చింది. షాహిద్ కపూర్ హీరోగా నటించిన ఈ చిత్రం జనవరి 31న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి టాక్ సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో షాహిద్‌తో కలిసి పూజా ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఈ సందర్భంగా సినిమా గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది. పూజా సమాధానం చెప్పిన తర్వాత కూడా సదరు విలేకరి 'మీరు సినిమాలు ఎలా ఎంచుకుంటారు? స్టార్ హీరోల చిత్రాలైతేనే చేస్తారా?'అని మళ్లీ అడిగాడు. ఇలా స్టార్ హీరోలపైనే వరుస ప్రశ్నలు వేయడంతో పూజా హెగ్డే సహనాన్ని కోల్పోయింది. 'అసలు మీ సమస్య ఏంటి? ఏం సమాధానం కావాలి' అంటూ ఫైర్ అయింది. దీంతో షాహిద్ వెంటనే కలగజేసుకొని మ్యాటర్‌ని డైవర్ట్ చేశాడు.'నువ్వు యాక్ట్ చేసిన స్టార్ హీరోలంటే అతడికి ఇష్టం అనుకుంటా.

## ఈ కాలంలోనూ ఇలా చేస్తే ఎలా మలైకా?



సామాన్యులైనా సెలబ్రిటీలు అయినా సరే మనుషులే. కాబట్టి అబద్ధాలు చెప్పడం, మోసం చేయడం లాంటివి చేస్తుంటారు. ఈసారి బాలీవుడ్ ఐటమ్ బ్యూటీ మలైకా అరోరా.. అలాంటి ఓ పొరపాటు చేసి దొరికిపోయింది. దీంతో సోషల్ మీడియాలో పెద్ద చర్చ నడుస్తోంది. ఇంతకీ అసలేమైంది? ఏంటి విషయం? ఐటమ్ సాంగ్స్‌తో గుర్తింపు తెచ్చుకున్న మలైకా అరోరాకు తెలుగులోనూ ఫ్యాన్స్ ఉన్నారు. ఎందుకంటే 'గబ్బర్ సింగ్' చిత్రంలో కెవ్వు కేక పాటలో డ్యాన్స్ చేసి ఇక్కడ కూడా క్రేజ్ సంపాదించుకుంది. చాన్నాళ్ల పాటు సినిమాలకు బ్రేక్ ఇచ్చిన మలైకా.. ఈ మధ్యనే మళ్లీ సాంగ్స్ చేస్తోంది. రీసెంట్‌గా థియేటర్లలో రిలీజైన 'థామా'లోనూ ఓ క్రేజీ సాంగ్ చేసింది. సరే ఇదంతా పక్కనబెడితే తాజాగా 50వ పుట్టినరోజు వేడుకల్ని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకుంది. సినిమా సెలబ్రిటీ.. బర్త్ డే సెలబ్రేట్ చేసుకోవడం, సెలబ్రిటీలు సందడి చేయడం సాధారణమే. అయితే మలైకా తన 50వ పుట్టినరోజు అని చెప్పింది. కానీ నెటిజన్లు మాత్రం ఆమె అబద్ధం చెబుతోందని అంటున్నారు. ఎందుకంటే గతంలో 2019లో 46వ బర్త్ డేని జరుపుకొంది. అంటే ఇప్పుడు 52వ ఏడాదిలోకి వస్తుంది. కానీ విచిత్రంగా కేక్‌పైన 50 అని నంబర్ కనిపించింది. వికీపీడియా లేని టైంలో ఇలాంటివి ఏమైనా చేశారంటే సరేలే అనుకోవచ్చు. ఇంత టెక్నాలజీ ఉన్న ఈ కాలంలోనూ ఇలాంటి రెండేళ్ల వయసు తగ్గించుకోవడం ఏంటోనని నెటిజన్లు మాట్లాడుకుంటున్నారు. మలైకా విషయానికొస్తే.. సల్మాన్ ఖాన్ సోదరుడు అ?ర్బాజ్ ఖాన్‌ని 1998లో పెళ్లి చేసుకుంది. కానీ 2017లో విడాకులు ఇచ్చేసింది.

## 'పద్మావత్' ఆఫర్‌ను తిరస్కరించా!



తరచూ వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలుస్తుంటుంది అగ్ర కథానాయిక కంగనారనౌత్. తాజాగా ఆమె ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ లక్ష్యంగా తీవ్ర ఆరోపణలు చేసింది. ఆయన పేరు ప్రస్తావించకుండానే విమర్శలను ఎక్కుపెట్టింది. 'పద్మావత్' చిత్రంలో ఆయన ఇచ్చిన ఆఫర్‌ను తిరస్కరించానని చెప్పింది.పెద్ద దర్శకుల సినిమాల్లో నాయికల పాత్రలకు ఏమాత్రం ప్రాధాన్యత ఉండదని, వారికి ఓ పావుగంట మాత్రమే స్క్రీన్ టైమ్ కేటాయిస్తారని, వారి పాత్రల్ని తక్కువ చేసి చూపిస్తారని చెప్పుకొచ్చింది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ "పద్మావత్'లో అవకాశం వచ్చినప్పుడు స్క్రిప్ట్ మొత్తం ఇవ్వమని దర్శకుడిని అడిగా. అందుకు ఆయన నిరాకరించాడు.సినిమాలో నా పాత్ర ఏంటని అడిగితే 'అద్దం ముందు ముస్తాబవుతున్న కథానాయికను చూసి హీరో ప్రేమలో పడతాడు' అంటూ ఒక్కలైన్‌లో కథ చెప్పాడు. ఆ సినిమా చూసినప్పుడు కూడా హీరోయిన్ సినిమా మొత్తం అద్దం ముందే కూర్చొని కనిపిస్తుంది. దాంతో ఆయన చెప్పిన మాటలు నిజమే అనిపించాయి. హీరోయిన్ల విషయంలో దర్శకుల ఆలోచనా విధానం ఇలా ఉంటే ఏ దర్శకుడితో పనియాలి' అంటూ కంగనా రనౌత్ ప్రశ్నించింది.

## పరుగులు పెడుతోన్న పరమ్ సుందరి



'పరమ్ సుందరి'గా తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోంది యువ కథానాయిక జాన్వీ కపూర్. ఆమె, బాలీవుడ్ కథానాయకుడు సిద్ధార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. 'పరమ్ సుందరి'గా తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోంది యువ కథానాయిక జాన్వీ కపూర్. ఆమె, బాలీవుడ్ కథానాయకుడు సిద్ధార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. రొమాంటిక్ కామెడీ డ్రామా నేపథ్యంలో తుషార్ జలోటా తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణ కేరళలో శరవేగంగా జరుగుతున్నట్లు తెలుపుతూ.. సామాజిక మాధ్యమాల వేదికగా సెట్స్ నుంచి ఓ ఫొటోను పంచుకుంది జాన్వీ. దిల్లీకి చెందిన అబ్బాయి, కేరళ అమ్మాయికి మధ్య చిగురించిన ప్రేమకథ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది. ఇందులో తొలిసారి కలిసి నటిస్తోన్న సిద్ధార్థ్, జాన్వీల జోడీ సినిమాకే ప్రధాన ఆకర్షణగా ఉండనున్నట్లు, త్వరలో టీజర్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. దినేశ్ విజన్ నిర్మిస్తున్న ఈ సినిమా జులై 25న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## పిల్లాడి ప్రవర్తనతో షాక్‌లో టాలీవుడ్ హీరోయిన్..

### ఎస్పీ చరణ్ రియాక్షన్ చూశారా?



హీరోయిన్ కాయదు లోహర్‌కు వింత అనుభవం ఎదురైంది. డ్రాగన్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె తమిళ సరిగమప లిటిల్ ఛాంప్స్ సీజన్ 4కు హాజరైంది. అక్కడ పాటలు పాడే ఓ బుడ్డోడు హీరోయిన్‌ను హత్తుకుని ముద్దుల వర్షం కురిపించాడు. ఈ క్రమంలో హీరోయిన్ పెదాలపైనా ముద్దు పెట్టేందుకు ప్రయత్నించగా ఆమె తల పక్కకు తిప్పుకుంది. ఇది చూసిన జడ్జి ఎస్పీ చరణ్ ఏమీ చేయలేక చిరునవ్వు చిందించాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారగా నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. షో టీఆర్పీ కోసం పిల్లలతో ఇలాంటి పనులు చేయించడం దారుణమని కామెంట్లు చేస్తున్నారు. మరికొందరేమో సోషల్ మీడియా వల్ల పిల్లలు చెడిపోతున్నారనడానికి ఇదే సాక్ష్యమంటున్నారు. తల్లిదండ్రులైనా పిల్లలు ఎలా నడుచుకోవాలనేది నేర్పిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి పనులు చేసినప్పుడు నవ్వడానికి బదులు లాగి పెట్టి ఒక్కటిస్తే వారే దారికొస్తారని సలహా ఇస్తున్నారు.

### తెలుగులోనూ యాక్ట్ చేసిన హీరోయిన్

తమిళంలో ప్రసారమవుతున్న సరిగమప లిటిల్ ఛాంప్స్ నాలుగో సీజన్‌కు సింగర్ శ్వేతా మోహన్‌తో పాటు, దివంగత గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం తనయుడు ఎస్పీ చరణ్ జడ్జిగా వ్యవహరిస్తున్నారు. హీరోయిన్ కాయదు లోహర్ విషయానికి వస్తే.. అస్సాం రాష్ట్రానికి చెందిన ఈ బ్యూటీ ముగిల్‌పేటె అనే కన్నడ సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. పతనోపాతం నూట్టండుతో మలయాళంలో ప్రవేశించింది. అదే ఏడాది శ్రీవిష్ణు హీరోగా నటించిన అల్లూరి (2022) సినిమాతో తెలుగువారిని పలకరించింది. ప్రస్తుతం డ్రాగన్ సినిమా చేస్తోంది. లవ్ టుడే ఫేమ్ ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించిన ఈ సినిమా ఫిబ్రవరి 21న విడుదల కానుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.